సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 24 | నవంబర్ | 2024 | పేజీలు : 24



## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలను ప్రారంభించిన మంత్రి సీతక్క



4 లో






# టార్గెట్... నవ ఓటర్!

- ఓటు నమోదుకు ఆశావహుల తంటాలు
- ఎన్నికల పోటీకి నాయకుల ఆసక్తి
- కొత్త ఓటర్ల నమోదు , మార్పులు చేర్పుల పై దృష్టి
- ఇంటింటికి తిరిగి వివరాలు సేకరణ
- వివరాలు చెబితే తామే దరఖాస్తు చేస్తామని వెల్లడి
- వచ్చే నెల 24 వరకు అభ్యంతరాల స్వీకరణ
- జనవరి 6న తుది ఓటరు జాబితా వెల్లడి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 23: టార్గెట్ నవ ఓటర్ . కొత్త ఓటర్ల నమోదు పై అటు అధికారులు, ఇటు రాజకీయ నాయకులు ప్రత్యేక దృష్టి సారించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ కి అసక్తి చూపుతున్న వారు ఓటర్ల లిస్టులో కొత్త ఓటర్ల ను చేర్చటం , మార్పులు , చేర్పుల పై ఫోకస్ చేస్తున్నారు. ఎన్నికలలో పోటీకి సిద్దమైన ఆశావహులు వార్డుల వారీగా ఓటర్ లిస్టులు తయారు

మిగతా 2లో..

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎస్పీ డాక్టర్ శబరిస్

2 లో



# సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

### ఉద్యోగుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : మంత్రి సీతక్క

ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య): సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం, ఉద్యోగుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదారాబాద్ సంయుక్తంగా జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరంను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ సుంకవెల్లి చిన్నబాబు, మహిళాభివృద్ధి, శిశు




సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యధిక స్థాయిలో క్షేత్ర స్థాయి ఉద్యోగులు ఉన్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖకు మంత్రిగా భాద్యతలు నిర్వర్తించడం నాకు ఎంతో సంతోషకరం

మిగతా 2లో..



# టార్గెట్ ... నవ ఓటర్!

మొదటి పేజీ తరువాయి..

చేసుకుంటున్నారు.ఒకవేళ తమకు రిజర్వేషన్ అనుకూలిస్తే తమకు అనుకూలించకపోతే తమ స్నేహితులకు, తమ పార్టీ నేతలకు అక్కరకు వస్తుందనే భావనతో కొత్తగా పోటీకి ఆసక్తి చూపుతున్న వారు ఓటర్ల కు చేరువయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఓటర్ల దృష్టి లో పడేందుకు...

పోటీకి సిద్దమైన ఆశావహులు ఓటర్ల దృష్టిలో పడేందుకు ప్రయత్నిస్తున్నారు. ఓటరు లిస్టులో పేర్లు ఉండి చనిపోయిన వారి పేర్లు తొలగిస్తున్నారు. అసలు ఓటు హక్కు లేని వారు కొత్తగా ఓటర్ గా అప్లయ్ చేసుకోవటంతో పాటు జాబితాలో పేర్లు ఉన్నప్పటికి ఇల్లు మారినా , టౌన్ మారినా మార్పులు , చేర్పులకు అవకాశం ఉంది. దీంతో కొత్త ఓటర్ల చేరిక , మార్పులు , చేర్పుల పై పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న వాళ్లు దృష్టి పెట్టారు. రిజర్వేషన్ అనుకూలిస్తే తమ కు అనుకూలించకపోతే తమ స్నేహితులకు అవసరం ఉంటుందని భావించి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు. ఇంటింటికి వివరాలు తీసుకొని తామే అప్లయ్ చేస్తామంటున్నారు. నూతన ఓటరు నమోదుకు తప్పులు దొర్లినా, పేరు లేకున్నా , ఇంకా ఇతరత్రా వాటికి ఫారం -8, పేరు తొలగించేందుకు ఫారం-7 దరఖాస్తులు అందించేం దుకు ఈనెల 28 వరకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. అభ్యంతరాలను డిసెంబర్ 24 వరకు పరిశీలించి , జనవరి 6 వరకు తుది ఓటరు జాబితాను వెల్లడించడానికి ఆయా జిల్లాలో ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుంది.

## 18 ఏళ్లు నిండితే....

పద్దె నిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుంది. దీంతో వివిధ పార్టీ నేతలు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. 18 ఏళ్లు పూర్తయిన యువతీ యువకులు తమ ఓటును నమోదు చేసుకునేలా ఓటు హక్కు ప్రాధాన్యత పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఆయా జిల్లాల ఎన్నికల కమిషన్ లకు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న జాబితాలో మరణించిన వారి పేర్లు తొలగింపు, తప్పుల సవరణ కు ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పిస్తోంది. ఉమ్మడి జిల్లాలో కార్యక్రమాలు కొనసాగుతుండటంతో వీటిని నిత్యం సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తున్నారు. యవ ఓటరు నమోదు లక్ష్యంగా శనివారం జోరుగా నిర్వహిస్తుండగా ఆదివారం కూడా నిర్వహిస్తున్నారు. దీంతో ఎన్నికల పోటీ చేయాలనుకునే నేతలు కొత్త ఓటర్ల నమోదు, మార్పులు , చేర్పుల పై దృష్టి సారించారు.

# సమాజంలో మహోన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి

### పాఠశాలలలో విద్యార్థులకు అత్యుత్తమమైన బోధనలు అందించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య): సమాజంలో మహోన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ఎస్ ఎస్ సి పరీక్షల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం ఉండేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, పాఠశాలలు ,వసతి గృహాలలో రుచికరమైన మధ్యాహ్న భోజనం, పరిశుభ్రత, నిరంతర విద్యుత్ సదుపాయం, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థినీ విద్యార్థులకు విద్యా బోధనలు అందించాలని అదే విధంగా వారిని దత్తత తీసుకొని వారి అభ్యసన స్థాయిలను మెరుగు పడేౌదుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి,తో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని విద్యాసంస్థలలో అత్యుత్తమమైన బోధనలు అందించడానికి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి సబ్జెక్టుల వారిగా అర్థమయ్యే రీతిలో బోధించాలని, విద్యార్థి యొక్క చదువు, వ్యక్తిగత విషయాలపై దృష్టి పెట్టాలని, వారి హాజరు శాతాన్ని 100 శాతం వచ్చే



వరకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని ,వారి యొక్క మేధస్సును వెలికి తీసేందుకు నూతన ఆవిష్కరణలకు వారిని ప్రేరేపించాలని, ప్రతి సబ్జెక్టులో పిల్లలు పట్టు సాధించేందుకు పక్కా ప్రణాళికతో ప్రధానోపాధ్యాయులు ముందుకు సాగాలన్నారు, విద్యతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక స్థితిగతులపై ప్రత్యేక తరగతులు జిల్లా వైద్యాధికారి వారి సహకారంతో నిర్వహించాలని, సూచించారు. పిల్లలు పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరయ్యేందు కు కృషి చేయాలని షెడ్యూలు ప్రకారం పేరెంట్స్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన సమయంలో రుచికరమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా వంట సిబ్బంది భోజనాలు సిద్ధం చేయాలని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిరంతరం విద్యుత్తు సదుపాయం ఉండేలా చూసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఆర్ బి ఎస్ కే క్యాంపులు నిర్వహించాలని, సూచించారు.సమాజానికి భావి భారత పౌరులను అందించే మహోన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అన్నారు. మండలాల ప్రత్యేక అధికారులను అన్ని పాఠశాలలు,వసతి గృహాలలో అందిస్తున్న సేవలపై నిత్యం సమీక్షలు, తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఎంఈఓ లు ప్రోగ్రాం ఆఫీసర్స్ అప్పారావు, చంద్రశేఖర్ ఆజాద్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎస్పీ డాక్టర్ శబరిస్

వాజేడు 23 మేజర్ న్యూస్ సూర్య:ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు కాలనీలో నక్సల్ చేతిలో హతమైన ఉయిక రమేష్ అర్జునుల కుటుంబాలను ములుగు ఎస్పి డాక్టర్ శబరిస్ పరామర్శించారు. వారితో ముఖాముఖి మాట్లాడి వారికి ఆర్థిక సహాయం చేశారు. అంతేకాకుండా వారికి రావలసిన ప్రభుత్వ ఉద్యోగం ఎక్స్రేసి యును త్వరితగతిన వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్ ఎస్సై హరీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సరైన ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి..

అని అన్నారు. మన ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మా ఆడబిడ్డలు, ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఆపన్న హస్తం, వారి ఆరోగ్యం సంరక్షణలో ఆత్మీయ నేస్తం అని అన్నారు. అధికశాతం మంది మహిళా ఉద్యోగులు ఉన్న మన శాఖలో రాష్ట్రంలో మాతా, శిశు మరణాలు తగ్గించాలనే పభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఎన్నో కష్టనష్టాలకోర్చి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తూ వారి మెరుగైన జీవనానికి పాటుపడుతున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు సరైన గుర్తింపు ఇవ్వాలని, ఎన్నో ఏండ్ల నాటి నుండి పని చేస్తున్న వారికి ప్రభుత్వం తరపున సరైన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో వారికి రిటైర్మెంట్ ఇతర ప్రయోజనాలు అందించే ఉద్దేశ్యంతో కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని త్వరలోనే అవి అమల్లోకి వస్తాయని అన్నారు.ఏ నిర్ణయాలు తీసుకున్నా ఉద్యోగుల ఆరోగ్యాన్ని మించిన అంశం మరేదీ లేదనే ఉద్దేశం తో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఈ ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా ములుగుజిల్లాలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాన్సర్ ఏ రూపంలో వస్తుందో మనకు తెలియదని, దాన్ని ముందస్తు పరీక్షలు చేసుకొని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులనుండి బయటపడవచ్చని అన్నారు. రోగం వచ్చాక బాధపడేకన్నా రాకముందే దాన్ని నివారించడం చాలా ముఖ్యమని అన్నారు. గాలి, నీరు, నేల ఇలా పంచభూతాలు కలుషితం అవుతున్న ఈరోజుల్లో తినే ఆహారంలో జరిగే కల్తీ వల్ల చాలా వరకు ప్రమాదకరమైన క్యాన్సర్లు వస్తున్నందున ప్రజలంతా నాణ్యమైన కల్తీ లేని ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఎంత ఉత్సాహంగా పనిచేయాలన్న సరైన ఆరోగ్యం లేనిదే



సాధ్యంకాదు, ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మనిషి ఏ లక్ష్యాలు సాధించాలన్నా, ఎంత ఉన్నతంగా ఎదగాలన్న, ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమైన అంశం. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, జిల్లాలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పదిలం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ అంగన్వాడీ టీచర్, ఆయాలకు ఈ పరీక్షలు ఉచితంగా అందించాలని శ్రీకారం చుట్టి నారనీ, జిల్లాలో అన్ని మండలాల వారు లబ్ది పొందేలా ఈ కార్యక్రమం 2 రోజులపాటు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని, ఐటిడిఏ గిరిజన భవన్, ఏటూర్ నాగారంలో సమీప మండలాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ సుంకవెళ్లి చిన్నబాబు



మాట్లాడుతూ సమాజంలో నేడు క్యాన్సర్ మహమ్మారి చాపకింద నీరులా ప్రాకుతున్న ఈ రోజుల్లో పేదరికంలో ఉన్న చాలామంది మహిళలు సరైన ముందస్తు పరీక్షలు లేని కారణంగా మృత్యువాత పడే ప్రమాదం ఉన్నదని గమనించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సమాజంలో మా వంతు భాద్యతగా ఈ ప్రమాదం నుండి మహిళలను కాపాడాలనే దృఢ సంకల్పంతో ఈ ఫౌండేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తుందని అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎంతో కృషి చేస్తున్న మా అంగన్వాడీ టీచర్లు ఆయాలను ప్రత్యేకంగా గుర్తించి వారి ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి శిరీష మాట్లాడుతూ చేస్తూ మా అంగన్వాడీ టీచర్లు ఆయాల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధతో మాతృ హృదయంతో స్పందించి ఇంతగొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్కకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి సిడిపిఓ మల్లీశ్వరి, ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ దమ్మ శ్రీకాంత్, హైసియా అధ్యక్షులు ప్రశాంత్ నందెల్లా, నిర్మాణ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయూర్, అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



గీసుగొండ నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు గీసుగొండ మండల దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోట ప్రమోద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొనయమాకుల గ్రామంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సిరిసే శ్రీకాంత్, గీసుగొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు పసుల రాజేందర్, బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు లాడే సంతోష్, కందరి గోపాల్ , జహీర్,సారంగం, మార్గం రాజు,రంగారావు యూత్ నాయకులు రాజీవ్ గాంధీ, రాంబాబు ,శ్రీకాంత్, ప్రశాంత్ ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహాయుతి కూటమికి శుభాకాంక్షలు



గీసుగొండ నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఘనవిజయం సాధించిన మహాయుతి కూటమికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ యావత్ భారత దేశ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ నాయకుడైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ఎలా సమ ర్థిస్తున్నారో మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ప్రపంచ దేశ విదేశాలలో భారతదేశ కీర్తి ప్రతిష్టలు అతి ఉన్నతమైన స్థానాలలో నిలపడా నికి ప్రయత్నం చేస్తున్నటువంటి నరేంద్రుడి నాయకత్వం బలపరిచి, వారిని ఆశీర్వదించి అభిమానించి, హక్కున్న చేర్చుకున్న మహారాష్ట్ర ప్రజలకు,బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## డి.ఎస్.పి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత



కాటారం, నవంబర్ 23, మేజర్ సూర్య న్యూస్: ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాటారం మండల అధ్యక్షుడు కోరాళ్ళ శ్యామ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ నాగరాజుకు 5 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని, ప్రజలందరికీ ఉచిత వైద్యం ఇవ్వాలి అని ప్రతి గ్రామంలో అత్యున్నతమైన హాస్పిటల్ నిర్మించాలని అన్నారు. అర్హతలను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవప్రదమైన పని కల్పించాలని తద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగుపడుతుందని తెలిపారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒకరు ఎకర భూమి ఇవ్వాలని కోరారు. అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇళ్ళను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్, మండల నాయకులు పంగ మహేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

### అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

### మరో భవనంలోకి మార్చాలని డీఈఓ కు కలెక్టర్ ఆదేశం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వంటగదిలో మధ్యాహ్న భోజనం కోసం వండిన వంటలను పరిశీలించారు.స్టోర్ రూమ్, డార్మెటరీ హాల్ లను తనిఖీ చేసి అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహార పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నా రు. ప్రస్తుతం అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతున్నదని



భవనం అసంపూర్తి నిర్మాణంలో ఉందని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి స తీసుకు రాగా జిల్లా విద్యాశాఖ అధికారి తో ఫోన్లో మాట్లాడి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను మరొక భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, శీతాకాలం దృష్యా స్నానాలకు వేడి నీటిని అందించేందుకు వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఒక జత యూనిఫామ్ మాత్రమే అందించారని మరొక జత యూనిఫామ్ అందించాలని డిఈఓను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు సకాలంలో హాజరు కావాలని స్పష్టం చేశారు. పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఏదేని ఆరోగ్య సమస్య వస్తే వెంటనే వైద్య సేవలు అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ కంఠం భూమిలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

### పర్మిషన్ పేరుతో కార్యదర్శి ఇబ్బందులు

### తోటి తెగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు - గుర్రం రఘు



గీసుగొండ నవంబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని అనంతారం గ్రామంలో ఉన్న గ్రామకంఠం భూమిని ఇంటి స్థలం లేని అర్హులకు కేటాయిం చాలని తోటి తెగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కంఠం భూమిని ఇళ్లులేని వారికి కేటాయించాలని కోరుతూ గ్రామస్థులు గతంలో తీర్మానం చేశామని తెలిపారు.ఇదే విషయమై కార్యదర్శి,స్పెషల్ ఆఫీసర్ ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఉండాలని,పర్మిషన్ లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టద్దని అడ్డుపడుతున్నట్లు తెలిపారు.మూడు నెలల క్రితం గ్రామకంఠం భూమిలో ఇల్లు లేనివారికి ఇంటి స్థలం కేటాంచాలని కోరుతూ జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే ,స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.గత 70 సంవత్సరాల క్రితమే అనంతారం పాత ఊరు ప్రకారం గ్రామకంఠం భూమిలో 60 కుటుంబాలు ఇల్లు నిర్మించుకున్నాయని అన్నారు.ఇంటి నిర్మాణానికి పర్మిషన్ పేరుతో కార్యదర్శి ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆదివాసి గిరిజన మహిళ ఆకుల రాజమని,దూడే శ్రీకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



పాత ఇంటి స్థలంలో కొత్తగా నిర్మించుకుంటున్న ఇంటికి అనుమతి ఉండాలని, అనుమతి లేకుండా ఇల్లు కట్టవద్దని కార్యదర్శి అడ్డు చెప్తున్నట్లు పేర్కొన్నారు. అప్పులు తెచ్చి తాము ఇంటి నిర్మాణం చేసుకుంటున్నామని, ఇంటి నిర్మాణం ఆగిపోయే సరికి కిటికీలు,దర్వాజలు పాడైపోతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయమై తాము ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తమకు అనుకూలంగా మాట్లాడారని తెలిపారు.కాగ ఇదే విషయమై గీసుగొండ ఎం.పి.ఓ ఆడేపు ప్రభాకర్ అనంతారం గ్రామస్తులతో మాట్లాడి ఇంటి నిర్మాణంపై గ్రామస్థులతో చర్చించి,గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శికి వినతిపత్రం అందచేయాలని సూచించినట్లు తెలిసింది.



## జర్నలిస్ట్ గంట దేవదాసును పరామర్శించిన మాజీ ఎంపీపీ

కాటారం, నవంబర్ 23, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలో జర్నలిస్టుగా పనిచేస్తున్న గంట దేవదాసు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ దేవదాస్ స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దేవదాసు యొక్క ఆరోగ్యం తొందరగా సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి కుమారి యాదవ్, పున్నం రమేష్ పాల్గొన్నారు.



## సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను

# వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, నవంబర్ 23 ,మేజర్ న్యూస్ సూర్య: సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియ జరుగుతున్న కంప్యూటరీకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెబ్సైట్ పనితీరుపై కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడు తూ ఆన్లైన్ డేటా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఎలాంటి తప్పులు లేకుండా సరైన విధంగాహౌస్ లిస్టింగ్ ప్రకారం అన్ని కుటుంబాల పూర్తి వివరాలను నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు సూచించారు. అవసరమైతే ఆన్లైన్ కు కావాల్సిన మరిన్ని అదనపు కంప్యూటర్ లను వెంటనే ఏర్పాటు చేయించాలని ఆదేశించారు.ప్రతి రోజు 45 వరకు ఫార్మ్ ల కంప్యూటరీకరణ చేయాలని తెలిపారు.ఎన్యూమరేషన్ బ్లాకులకు అనుగుణంగా కంప్యూటర్ తో పాటు ఆపరేటర్ లను తీసుకొని, సర్వే ఫార్మ్ లను ఇవ్వాలన్నారు. పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ పాల్గొన్నారు.

## సర్వే డేటా ఆన్లైన్ చేసే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





భూపాలపల్లి రూరల్ నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే డేటా ఆన్లైన్ చేయు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసి కార్యాలయం నుండి ఆన్లైన్ ప్రక్రియ నిర్వహణపై రెవెన్యూ, పంచాయితీ రాజ్, ప్రణాళిక, మండల, మున్సిపల్ ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి అవుతుందని తెలిపారు. సర్వే ప్రక్రియను విజయవతంగా పూర్తి చేయడం పట్ల సిబ్బందిని, సహకరించిన ప్రజలను అభినందించారు. అదే స్ఫూర్తితో డేటా నమోదును ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని, ఏ చిన్న పొరపా టుకు తావు ఉండకూడదని కలెక్టర్ సూచించారు. తహశీల్దార్లు, ఎంపిడివోలు, ప్రణాళిక శాఖ సమన్వయంతో డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు.సర్వే డేటా భవిష్యత్తులో జిల్లా అభివృద్ధి కోసం కీలకమవుతుందని, అందువల్ల చాలా జాగ్రత్తగా ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, సిపిఓ బాబూరావు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

### జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలను ప్రారంభించిన మంత్రి సీతక్క



ములుగు, సూర్యప్రజ్ఞతి నవంబర్ 23 (మేజర్ న్యూస్): దివ్యాంగులను ఎవరు చిన్నచూపు చూడవద్దని, దివ్యాంగులు ఆందోళన చెందకుండా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రం లోని జూనియర్ కళాశాల మైదానం లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి క్రీడోత్సవలను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంథాలయాల చైర్మెన్ రవి చందర్ లతో కలిసి మంత్రి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులు ఆవేదన చెందకుండా క్రీడలలో, ఉద్యోగ రంగాలలో రాణించాలని కోరారు. గత పాలకులు దివ్యాంగుల సంక్షేమం కోసం 10 కోట్ల రూపాయలను కేటాయించగా నేటి ప్రజా ప్రభుత్వం 50 కోట్లను కేటాయించిందని, ఇప్పటికే వికలాంగులకు పలు రకాల వాహనాలు అందిస్తుండగా రానున్న రోజులలో వారు వ్యాపారాలు చేసుకుని అభివృద్ధి చెందడానికి మాడల్ వాహనాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శిరీష, ఎస్సి కార్పొరేషన్ ఈడి తూల రవి, దివ్యాంగుల సంఘాల నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు

# పౌష్టిక ఆహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పోషిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా అమలవుతున్నది అనే తీరు పైన వరంగల్ మండలంలోని మట్టేవాడ,గిర్మాజీ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా మట్టేవాడ హై స్కూల్, గిర్మాజిపేట హైస్కూల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్స్ బాక్స్ ను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అందులో ఉన్న కంప్లైంట్స్ ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి అందులో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం లో ఆహార విషయంలో సరిగా వండడం లేదని, వచ్చిన కంప్లైంట్స్ ని పరిశీలించి అందుకు గల కారణాలను పరిశీలించాలని డిఈఓ జగదీశ్వర్ ను ఆదేశించారు. ఆకస్మిక తనిఖీ లో జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో మౌలిక వసతులు పరిశీలించి పాఠశాలల్లో చుట్టు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి చుట్టు పరిసరాలలో శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో నీటి ట్యాంక్ లీకేజీని గమనించి లికేజిని అరికట్టుటకు నివేదికలు సమర్పించి నీటి వృధాను అరికట్టాలని సూచించారు. పాఠశాల గదులను పరిశీలించి విద్యార్థులతో వారి భవిష్యత్తు లో మీరేం అవ్వాలనుకుంటున్నారు అనే అంశం పై పిల్లల యొక్క భవిష్యత్తు ఆలోచనల పైన పిల్లలతో సంభాషించారు.పాఠశాలలోని వంటగదిని, వంట సామాగ్రి నిల్వలు గదిని పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. పిల్లల కోసం తయారు చేసిన మధ్యహ్నం భోజనం ను పరిశీలించారు.పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటకు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆకస్మిక తనిఖీల్లో వరంగల్ తాహసిల్దార్ ఇక్బాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# అంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలి

### స్వచ్ఛంద సంస్థలు మారుమూల గ్రామాలకు తరలి రావాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క



గోవిందరావుపేట, నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య): అంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలని, స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలకు తరలివచ్చి గ్రామీణ అభివృద్ధిలో తోడ్పడాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామంలోని లక్నవరంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి నిర్మాణ్ సంస్థ నేతృత్వంలో జిల్లాకు విచ్చేసిన 50 కార్పొరేట్ సంస్థల ప్రతినిధుల బృందం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంతరాలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలని స్వచ్ఛంద సంస్థలు గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు కేవలం నగరాల చుట్టూ ఉన్న ప్రాంతాల అభివృద్ధి వైపే మొగ్గు చూపుతున్నారని నిజానికి స్వచ్ఛంద సంస్థల అవసరం ములుగు జిల్లా లాంటి మార్మూల ప్రాంతాలకు ఎంతో అవసరం ఉందని ఈ సందర్భంగానే ములుగు ప్రాంత అభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు.

స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలకు రావడం ద్వారా ఒక విభిన్నమైన వాతావరణం ఏర్పడుతుందని దీని ద్వారా గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు మారుమూల ప్రాంతాలపై దృష్టి పెట్టడం వల్ల వెనుకబడిన ప్రాంతాలు ఏ విధంగా అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలో స్థానిక యువతకు ఎలాంటి నైపుణ్య శిక్షణ అందించాలో మహిళలకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించాలో అనే పలు చర్చించే అవకాశం ఉంటుందని అన్నారు. ఒకొక్క సంస్థ ఒక గ్రామానికి దత్తత తీసుకొని సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి చేయాలని మంత్రి కోరారు.ములుగు ప్రాంతానికి వచ్చిన స్వచ్ఛంద సంస్థలకు జిల్లా యంత్రాంగం నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన ఎంతో అవసరం ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక మంత్రి సీతక్క చొరవతో మల్టీ నేషనల్ కంపెనీలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముందుకు వచ్చాయని , స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలో స్వచ్ఛంద సంస్థలకు అర్థమయ్యే రీతిలో వివరించడం ద్వారా వాటి ఆచరణ అమలు కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థలు పరిశీలించిన, గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. నిర్మాన్ సంస్థ సిఈఓ మయూర్ మాట్లాడుతూ స్థానిక మంత్రి ప్రత్యేక శ్రద్ధతో అనేక స్వచ్ఛంద సంస్థలను గ్రామీణ ప్రాంతాలకు తరలిరావాలని వారి సేవలు గిరిజన ప్రాంతాలకు ఎంతో అవసరం ఉందని గుర్తించి మాలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఆహ్వానం అందించారని తెలిపారు. దీనిలో భాగంగానే అనేక స్వచ్ఛంద సంస్థలు రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్బీనగర్, మాన్య తండా రాంనగర్ హబిటేషన్లలో పరిశీలించి , ఒక అధ్యయనం చేసి ఇక్కడ స్థానిక యువతకు మహిళలకు ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయి అనే అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి ముఖ్యంగా పాఠశాలలలో మౌలిక సదుపాయాలు స్థానిక యువతకు నైపుణ్యం శిక్షణ తరగతులు అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు గోవిందరావు పేట మండలం లోని రామ్ నగర్ గ్రామ పంచాయితీ, పరిదిలోని ఎల్ బి నగర్, మాన్య తండా లలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతొ కలసి గ్రామ సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామములో కల్పించవలసిన అవసరాలు, ప్రజలకు కావలసిన సౌకర్యాలను గ్రామస్తులు అర్జీల ద్వారా తెలిపారు. కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు గ్రామములలోనీ వీధులను సందర్శించారు. ఈ కార్యక్రమములో నిర్మాన్ సంస్థ, ఇతర కార్పోరేట్ సంస్థల ప్రతినిధులు, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, ఎంపిఓ శరత్, పంచాయితి సెక్రటరీ స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.





## లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

### జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్



మహబూబాబాద్ టౌన్,నవంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు ప్రతి నెల రూ.3000/-ల చొప్పున పెన్షన్ను మీడియా అకాడమి ద్వారా అందించడం జరుగుతున్నది. జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు ఈ సంవత్సరం 2024-2025కు సంబంధించిన లైఫ్ సర్టిఫికేట్లను జిల్లా పౌరసంబంధాల కార్యాలయానికి తేది.26.11.2024 లోపు అందజేయవలసిందిగా జిల్లా పౌరసంబంధాల అధికారి, పి.రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సర్వే వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య: సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) వివరాలను అత్యంత జాగ్రత్తగా ఈ నెల 30వ తేదీ నాటికి ఆన్ లైన్ లో నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేయడంపై ఎంపీడీవోలు, ఎంపీఓ, ఎంపీఎస్వోలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా





కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను డేటా ఎంట్రీ ఆపరేటర్లు శనివారం నుండి 30వ తేదీ వరకు వివరాల నమోదును పూర్తి చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సర్వే పత్రాలను భద్రంగా భద్రపరచాలన్నారు. సర్వే పత్రాల భద్రత విషయంలో సూపర్వైజర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈడీఎం శ్రీధర్, ఎంపిడివోలు, ఎంపీఓలు, ఎంపీ ఎస్ ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

రేగొండ, నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పాఠశాల,వసతి గృహాల్లో మండల ప్రజా పరిషత్ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని వసతి గృహాల్లో, సాంఘిక సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగుతున్నాయో తెలుసుకునేందుకు సందర్శించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు శనివారం రేగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహన్ని,ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసినట్లు మండల ప్రజా పరిషత్ అధికారి రాంప్రసాద్ తెలిపారు.వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉన్నాయో లేవో తెలుసుకొని ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మాధవి,సిబ్బంది పాల్గొన్నారు.

## పర్వతగిరిలో ఘనంగా

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



పర్వతగిరి (నవంబర్ 23 )సూర్య న్యూస్: పర్వతగిరిమండల కేంద్రంలో పార్టీ కార్యాలయం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కేక్ కట్ చేసిజన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాజి రైతుబంధు మండల కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్. పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మండల సీనియర్ నాయకులు కరిమిళ్ళ దుర్గారావు.మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అమడగాని రాజు, పట్టణ అధ్యక్షుడు మెరుగు వెంకన్న, యూత్ అధ్యక్షుడు.మండల యూత్ ప్రెసిడెంట్ బుర శ్యామ్. యూత్ నాయకులు పిట్టల రాజు. సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల భాస్కర్, మహిళా అధ్యక్షురాలు బరిగల విజయ, రంగు కుమార్ ఫర్టిలైజర్, వెంకట్. శ్రీను తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



కాటారం, నవంబర్ 23, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని పలు బాధిత కుటుంబాలను మంతిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. పరామర్శించిన వారిలో చింతకాని గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సుంకే నాగమణి తల్లిని, ఆతుకూరి వెంకటిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని భరోసా కల్పించారు, పొట్ట బానయ్య కుమారుడు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించిప్రగాఢ సానుభూతిని తెలిపారు. పుట్ట మధు వెంట తోట జనార్ధన్, జక్కు రాకేష్ జోడు శ్రీనివాస్, పంతకాని సడవలి, కొండగొర్ల వెంకటస్వామి, మందల లక్ష్మారెడ్డి, గాలి సడవలి, గుండ్లపల్లి అశోక్, మానం రాజబాబు, చందా శ్రీనివాస్, చకినాల ప్రశాంత్, కాటారపు రాజమౌళి, కొడపర్తి రవి, ఆత్కూరి బాలరాజు, మహేష్, తోట బాపు, సకినాల రాజయ్య తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల పేరుతో

# కటింగులు ఆపాలి



## రైతు సంఘం నేతల డిమాండ్

గోవిందరావుపేట, నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య): ధాన్యం కొనుగోళ్ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు గుండు రామస్వామి, కార్యదర్శి సామ చంద్రారెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రైతు సంఘం గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రైతుల ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ శాతం 17 ఉన్నా తీసుకోవాలని, కానీ మిల్లర్లు 13, 14 శాతం రావాలని రైతులని దగా చేయడం కోసం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రైతులకు సరైన దిగుబడి రాక పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. క్వింటాకు 4 నుంచి 5 కిలోలు కటింగ్ చేస్తున్నారని అన్నారు. ఎకరాకు రెండు నుంచి మూడు వేల వరకు రైతులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సీజన్లో పెట్టుబడులు పెరిగి దిగుబడి రాక ఇబ్బందులు పడుతుంటే తేమశాతం పేరుతో కటింగ్లు చేయడం సబబు కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయాలని బోనస్ చెల్లించి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి నాగరాజు ,కాప కోటేశ్వరరావు, అంబాల మురళి, వంక నాగేష్, పగిళ్ల లింగారెడ్డి, ఖ్యాతం సూర్యనారాయణ, మంచాల కవిత, కొటె కృష్ణారావు, అంజద్, గోపిశెట్టి ఐలయ్య, మహేందర్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## యోగ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ధర్మ రావు పేట ఆయుర్వేద ఆసుపత్రి వైద్యులు సదానందం

గణపురం (రూరల్) నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని ధర్మారావుపేట ఆయుర్వేద వైద్యశాల వైద్యులు సదానందం అన్నారు. యోగ కేంద్రాన్ని శనివారం డాక్టర్ సదానందం అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఆయుష్మాన్ భరత్ లో భాగంగా ఈ జిల్లలో మెదటి విడతలో 8 యోగ సెంటర్ లు రాగ అందులో ధర్మారావుపేట సెంటర్ ఒకటని తెలిపారు. యోగ కేంద్రం నిర్వహణలో భాగంగా పురుషుల విభాగా నికి పూజరి విజయభాస్కర్ మహిళా విభాగానికి వసంత యోగ మాస్టర్ లుగా ప్రభుత్వం నియమించింది అన్నారు.ఈ యోగ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆకుల సుభాష్ వాల నర్సింగ రావు ఆకుల రవీందర్ పోతుల విజేందర్ ఆకుల సదానందం దామోదర్ జలపారపు సాయిలు దూలం శంకర్ గండు శ్రీధర్ శ్రీనివాస్ బెనికి రాజు పాలకుర్తి సుభాష్ గంపల వేణు గందె ప్రకాష్ పూజారి బాబు కటకం స్వామి సింగం రాజ వీరు బొల్లం రాజమౌళి కుమార్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.



## 26న జరిగే రైతు కార్మిక సంఘాల ర్యాలీని జయప్రదం చేయాలి



గీసుగొండ నవంబర్23 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై విధానాలను నిరసిస్తూ ఈనెల 26వ తేదీన వరంగల్ రైల్వే స్టేషన్ నుండి చౌరస్తా వరకు జరుగు రైతు కార్మిక సంఘాల ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ రైతు కార్మిక సంఘాల నాయకులు వరంగల్ కూరగాయల మార్కెట్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మార్కెట్లోని కార్మికులకు కూరగాయల కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలకు వారు కరపత్రాలు పంచారు చేశారు.ఈ కార్యక్రమానికి రైతు సంఘం నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా వీరగోని శంకరయ్య, గోనె కుమారస్వామి, సోమిడి శ్రీనివాస్,ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్, గంగుల దయాకర్ మాట్లాడారు. రైతులందరికీ పూర్తిగా పంట రుణాలు మాఫీ చేయాలని ,రైతు వ్యతిరేక మూడు నెలల చట్టాలను రద్దు చేయాలని ,నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని, నెలకు కనీస వేతనం 26,000గా ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల , ప్రైవేటీకరణ ఆపాలని భూసేకరణ చట్టం 2013 ను అమలు చేయాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మహిళలు దళితులు గిరిజనులు మైనారిటీలపై జరుగుతున్న దాడులను హత్యలను అత్యాచారాలను అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏం సాగర్,సుధమల్ల భాస్కర్, ఎంఏ పాషా ,ఓదెల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలు అంగన్వాడి కేంద్రాలలో

# విద్యార్థులకు నాణ్యమైన ఆహార అందించాలి

**రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి**

**వసతి గృహాలు, పాఠశాలలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్ష**

**టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్ లతో రివ్యూ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



జనగామ అర్బన్, నవంబర్ 23 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ వసతి గృహాలు, అంగన్ వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. శనివారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టెలీ కాన్ఫెరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ టెలీ కాన్ఫెరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటు చేసుకోవడంపై ప్రభుత్వం సీరియస్గా ఉందని, ఎలాంటి అలసత్వం వహించినా సహించేది లేదని పేర్కొన్నారు.వివిధ శాఖల కార్యదర్శులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని గతంలో ఏర్పాటు చేశామని, పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ ఆసుపత్రులు వంటి అన్ని సంస్థల్లో ఆహారం అందించే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ల ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామని సిఎస్ తెలిపారు. మల్టీ డిసిప్లినరీ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి గత రెండేళ్లలో ఇలాంటి సంఘటనలు నమోదవుతున్న వసతి గృహాలను గుర్తించి, తక్షణమే తనిఖీలు నిర్వహించి సంఘటనలకు గల కారణాలు, సమస్యలు, పరిష్కారాలను చూడాలని ఆదేశించినట్లు ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వ వసతి గృహాలు ఆహార పదార్థాలను సక్రమంగా నిల్వ ఉంచాల్సిన అవసరం ఉందని సీఎస్ చెప్పారు. వంట చేసేవారు పరిశుభ్రత పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాలని, కంటెయినర్లు, బెంచీలు, ర్యాక్లు మొదలైన మౌలిక అవసరాలను అన్ని వసతి గృహాలకు తక్షణమే సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులకు నాణ్యమైన, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎస్ పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్లతో కూడిన ఫుడ్ సేఫ్టీ టీమ్ను ఏర్పాటు చేయాలని, అందులో పౌరసరఫరాల శాఖ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులను కూడా చేర్చాలని కలెక్టర్లను ఆదేశించారు. ఆయా వసతి గృహాల్లో వంట మనుషులకు, ఇతర సిబ్బందికి సరైన శిక్షణ ఇవ్వాలని, ఆహార పదార్థాలను సక్రమంగా నిల్వ చేయడం, వంట చేయడం, ఆహారం అందించే సమయంలో పరిశుభ్రత పాటించడంలో వారికి తగు విధంగా శిక్షణ ఇవ్వాలని సిఎస్ తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్ వాడీ కేంద్రాలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని, నిల్వ సౌకర్యాలు, వంట పాత్రలు శుభ్రం చేయడం, ఆహారాన్ని వడ్డించడం వరకు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. భవిష్యత్తులో వసతి గృహాల్లో ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎస్ ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ గణన సర్వేను విజయవంతంగా నిర్వహించి కోటి ల్యాండ్మార్క్ కు చేరుకున్నందుకు అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అభినందించారు.రాష్ట్రంలో అన్ని జిల్లాలు 90 శాతం గణనను పూర్తి చేసి, డేటా ఎంట్రీ పట్ల సిఎస్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ వసతి గృహాలను పరిశీలించి, అక్కడి మౌలిక వసతులు, వంట సరుకులు, మెనూ, తదితర వాటిపై నివేదికను ఇవ్వాల్సిందిగా జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. (స్థానిక సంస్థలు, రెవెన్యూ) అదనపు కలెక్టర్ల ఆధ్వర్యంలో నలుగురు జిల్లా స్థాయి అధికారులతో కూడిన ఫుడ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి, ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్ వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూస్తామన్నారు. అదే విధంగా జిల్లాలో హౌస్ లిస్టింగ్ ప్రకారం 99 శాతం సర్వే ప్రక్రియ పూర్తయ్యిందని, సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసేందుకు సరిపడా డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తీసుకోవడం జరిగిందన్నారు. సర్వే వివరాల ఆన్లైన్ నమోదు ప్రక్రియను వారంలోగా పూర్తిచేసేలా కృషి చేస్తామన్నారు.



## ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన కలెక్టర్ సత్యశారద



వర్ధన్నపేట.నవంబర్23(మేజర్ న్యూస్ సూర్య); వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే తనిఖీ లో భాగంగా జిల్లా కలెక్టర్ సత్య శారద శనివారం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మి కంగా తనిఖీ నిర్వహించారు ఈ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ పక్క గా జాగ్రత్త గా నిర్వహించాలని తెలిపారు నవంబర్ 30 లోగా డాటా ఎంట్రీ పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ ఆకస్మిక తనిఖీ లో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, సిపిఓ గోవిందా రాజన్, వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఈడీఎం రాజకుమార్ లు తదితరులు పాల్గొన్నారు

### ప్రభుత్వ నిబంధనల మేరకు

## ధాన్యం కొనుగోలు చేయాలి

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్23,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎఫ్ ఏక్యూ నామ్స్ అనుస రించి రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యచ్చర్ అదనపు కలెక్టర్ అన్నారు. శనివారం మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల ప్రకారం ఎఫ్ ఏక్యూ నామ్స్ అనుసరించి రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే బాగుంటుందని, అందుకు మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కేంద్రం నుండి కొనుగుల్లు చేసిన ఆరు లారీల ధాన్యాన్ని తరలించడం జరిగిందని, రైతులు పూర్తిగా నిబంధనలు పాటిస్తు, అధికారులకు సహకరించి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని, రైతులకు కొనుగోలు కేంద్రాల వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఏపీఎం తదితరులు ఉన్నారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



కాటారం, నవంబర్ 23, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల విద్యాలయం, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాన్ని కాటారం సబ్ కలెక్టర్ మయంక్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులలో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని పిల్లలు అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్, హాస్టల్ రూమ్ లను , వంటశాల, డైనింగ్ హాల్ లను, మరుగుదొడ్లను, మైదానం, ఆర్వో వాటర్ ప్లాంట్ ను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం తాసిల్దార్ నాగరాజు, ఫుడ్ ఇన్స్పెక్టర్, చల్ల సునీత, తదితరులు పాల్గొన్నారు.





## ఓటరు నమోదు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎలక్టోల్ అబ్జర్వర్ అయేషా

వర్ధన్నపేట,23నవంబర్,(మేజర్ న్యూస్ సూర్య): సంక్షిప్త సవరణ –2025 లో భాగంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో ఎలెక్ట్రోల్ అబ్జర్వర్ ఐఏఎస్ ఆయేషా మస్రత్ ఖానం ఓటరు నమోదు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.శనివారం వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామ బూత్ నెంబర్ 228,229 లను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా బిఎల్ఓ ల యొక్క రిజిస్టరులను తనిఖీ చేసి,తగు సూచనలు చేశారు.కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సత్యపాల్ రెడ్డి,తహసిల్దార్ విజయ సాగర్,ఆర్ఐ ఆసీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలన్నీ ఖచ్చితంగా నెరవేరుస్తాం




### ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయండి

### ఇప్పటికే ఐదు గ్యారెంటీలు విజయవంతంగా అమలు

### త్వరలోనే మరో రెండు అమలు చేస్తాం

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజా పాలన కళాయాత్ర ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని, ఇచ్చిన హామీలలో ఇప్పటికే ఐదు పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని, మరో రెండు గ్యారెంటీ త్వరలో అమలు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క అన్నారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలపై రెండు బృందాల కళాకారులు గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వ వివరాలను తెలియజేస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో కళాకారులు నిర్వహిస్తున్న కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేత, పది లక్షల రూపాయల లోపు ఆరోగ్యశ్రీ పథకాలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని, మరో రెండు పథకాలు అయినా మహాలక్ష్మి పథకం కింద



మహిళలకు 2500 రూపాయలు, పింఛన్ల పెంపు కార్యక్రమాన్ని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో 21 లక్షల మంది రైతులకు 16 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయగా మేము అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 13 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, డిసెంబర్ 9వ తేదీ లోగా మిగిలిన రైతులకు రుణమాఫీ చేస్తామని అన్నారు. రైతులు పండించిన సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని, పది నెలల కాలంలోనే 53 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని రానున్న వారం రోజుల్లో మరో తొమ్మిది వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. డీఎస్సీ ద్వారా ములుగు జిల్లాలో 195 మంది ఉద్యోగాలు పొందారని అన్నారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందిన వారి వివరాలను సేకరించి ప్రజల ముందు ఉంచుతామని, కళాకారులు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వం పై కొందరు కావాలని ఆరోపణలు చేస్తున్నారని గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను పొందుతున్న వివరాలను వివరించాలని సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. రఫిక్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, టిఎస్ఎస్ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 23 , మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, గురుకులాలు, కెజీబీవీలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థులకు అందించే భోజనం పై వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడారు. వివిధ శాఖల అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి పాఠశాలలు, హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, తదితర అన్ని సంస్థలలో ఆహారాన్ని అందించేందుకు ప్రమాణాలతో కూడిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అదేవిధంగా మల్టీ డిసిప్లనరీ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి గత రెండేళ్లలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగిన హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించి సంఘటనలు గల కారణాలను, సమస్యలకు పరిష్కారాలు చూపాలన్నారు. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్లతో కూడిన ఫుడ్ సేఫ్టీ టీం ను ఏర్పాటు చేయాలని, అందులో పౌరసరఫరాల శాఖ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులను కూడా చేర్చాలని కలెక్టరను ఆదేశించారు. ప్రభుత్వ హాస్టళ్లు, వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని , ఆహార పదార్థాల నిల్వ , వంట పాత్రలను శుభ్రం చేయడం, ఆహారాన్ని వడ్డించడం వరకు క్షుణ్ణంగా అధికారులు తనిఖీ చేయాలని జిల్లాల కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. భవిష్యత్తులో హాస్టళ్ల లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మినీ కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ భోజనం అందించే ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలన్నారు. వంట పాత్రలు,



వంట వండే ప్రాంతం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలన్నారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన పౌష్టికాహార భోజనం పై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. అన్ని రకాల హాస్టల్స్ భోజనం అందించే విధానాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా అధికారులతో ప్రతిరోజు పరిశీలించి నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల, హాస్టల్స్ లో భోజనం, తాగునీరు, పరిశు భ్రత, టాయిలెట్స్ నిర్వహణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని, వంట చేసే ప్రాంతంలో పరిశుభ్రత పాటించేలా, టాయిలెట్స్ నిర్వహణ బాగుండే విధంగా పర్యవేక్షించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు హాస్టళ్లను జిల్లా అధికారులు తనిఖీ చేశారు. దీనిలో భాగంగా హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ను బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో ఉన్న వంట సామగ్రి తో పాటు వంటగదిని పరిశీలించారు. హనుమకొండలోని ఎస్సీ కాలేజీ బాయ్స్ హాస్టల్ ను జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అశోక్ కుమార్ తనిఖీ చేశారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీలత కాజీపేటలోని బీసీ బాయ్స్ హాస్టల్ తో పాటు హనుమకొండ లోని బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ను తనిఖీ చేశారు. సమావేశంలో డీఆర్వో వై. వి. గణేష్, బీసీ వెల్ఫేర్ డీడీ రాం రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, గురుకులాలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ప్రతినిధులతో కలిసి మారుమూల తండాల్లో పర్యటించిన కలెక్టర్



గోవిందరావుపేట, నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని రామ్ నగర్ గ్రామ పంచాయితీ, పరిదిలోని ఎల్ బి నగర్, మాన్య తండా లలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతొ కలసి గ్రామ సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామములో కల్పించవలసిన అవసరాలు, ప్రజలకు కావలసిన సౌకర్యాలను గ్రామస్తులు అర్జీల ద్వారా తెలిపారు. కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు గ్రామములలోనీ వీధులను సందర్శించారు. ఈ కార్యక్రమములో నిర్మాన్ సంస్థ, ఇతర కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, తహసిల్దార్ సృజన్ కుమార్, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, ఎంపిఓ శరత్, పంచాయితి సెక్రటరీ స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



## ఎంపీడీఓ అడ్డూరి బాబు

కాటారం, నవంబర్ 23, మేజర్ సూర్య న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమం గురుకుల బాలురు పాఠశాలలోనీ తరగతి గదులను, వంటగదిని శనివారం పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, భోజనం, విద్యా విధానం మౌలిక సదుపాయాల వంటి అంశాలపై





ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, శుద్ధమైన తాగునీరు అందించాలని అన్నారు. వంటగది ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి షఫిర్ ఖాన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గుండమల్ల రవి కుటుంబాన్ని పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

నర్సింహుల పేట నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్: గుండమల్ల రవి కుటుంబాన్ని పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్. శనివారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామానికి చెందిన గుండమల్ల రవి భార్య గుండమల్ల యశోద ఈనెల 16న అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ బొజ్జన్నపేట గ్రామంలో గుండమల్ల రవి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రవి భార్య అయిన గుండమల్ల యశోద చిత్రపటానికి పూలమాలవేసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఇసం పెల్లి వెంకన్న (సుతారి), సీనియర్ నాయకులు మూల శ్రీనివాస్ రెడ్డి,చింత మల్ల యాకన్న,బూర్గుల రమేష్,బూర్గుల సోమయ్య, మెరుగు చొక్కాలు, గాడి పెల్లి అశోక్, మెరుగు వెంకట సాయిలు,గుండమల్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నూతన కమిటీ ఎన్నిక



భూపాలపల్లి రూరల్ నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి కృష్ణ కాలనీలోని సింగరేణి ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా 3వ మహాసభలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం పార్టీ జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మహాసభల కి కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య , రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన పోరాటాలని సమీక్షించడం జరిగిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద సమరసిల పోరాటాలకు ప్లాను సిద్ధం చేశారని తెలిపారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం సిపిఎం డిసెంబర్ నెలలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలని మహాసభలో తీర్మానించారని వెల్లడించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ మహాసభలలో రెండోసారి నూతన జిల్లా కార్యదర్శిగా బంద్ సాయిలు ఎన్నికయ్యారు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా చెన్నూరి రమేష్, పొలం రాజేందర్ ,గుర్రం దేవేందర్ ఎన్నికైనారు.జిల్లా కమిటీ సభ్యులుగా వెలిశెట్టి రాజయ్య, ఆత్కూరి శ్రీకాంత్ , సంగం ప్రీతి, రజనీకాంత్ ,సూదుల శంకర్, పోలం చిన్న రాజేందర్, కుంజం బుధవారం,ఆకుదారి రమేష్, వంగాల విజయలక్ష్మి, గడప శేఖర్ లు ఎన్నికయ్యారు.

## ఫ్రోబెల్ పాఠశాలలో ఘనంగా ఫ్యాన్సీ డే వేడుకలు

గణపురం (రూరల్) నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ పాఠశాలలో శనివారం ఫ్రీ కేజీ విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్ లో పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా వేడుకలను పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో నర్సరీ ఎల్ కేజీ యూకేజీ పిల్లలు ఉత్సాహంగా ఫ్యాన్సీ డ్రెస్సులు ధరించి ఆటలు పాటలు, డ్యాన్సులతో ఉల్లాసంగా వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ పిల్లలు ఫ్యాన్సీ డ్రెస్ వేసుకోవడం వల్ల వాళ్లు పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారని అలాగే ఈరోజు పిల్లల్లో కొత్తదనం ఆనందం ఉట్టిపడ్డాయనిపిల్లల ఆనందానికి అవధులు లేవని కృష్ణ అన్నారు ఈ కార్యక్రమాన్ని చూసేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ డైరెక్టర్స్ టీచర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పాఠశాల దారికి భూమి ఇచ్చిన దాతను సన్మానించిన ప్రత్యేక అధికారి విజయ సాగర్

వర్దన్నపేట నవంబర్ 23(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు దారి లేకపోవడంతో కట్ర్యాల – కొత్తపెల్లి రహదారి నుండి పాఠశాలకు కట్ర్యాల గ్రామస్తుడైన నాంపల్లి మల్లేశం తన సొంత భూమి నుండి వారి తల్లిదండ్రులయిన వెంకటమ్మ, వీరమల్లు ల జ్ఞాపకార్థం వారి పేర్ల మీద దారికి భూమిని దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం రోజున కట్ర్యాల గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో గ్రామస్తుల సమక్షంలో గ్రామ ప్రత్యేక అధికారి, వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్ భూమి దాత నాంపల్లి మల్లేశంను అభినందించి శాలువా తో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విజయసాగర్ మాట్లాడుతూ మేము గ్రామ ప్రత్యేక అధికారిగా గ్రామాన్ని సందర్శించినప్పుడు పాఠశాలకు దారి లేదనే విషయం తెలుసుకొని నాంపల్లి మల్లేశంను సంప్రదించ్చి పాఠశాలకు దారి ఇవ్వవలసిందిగా కోరగా వెంటనే



స్పందించి తన తల్లిదండ్రుల పేరు మీద దారి ఇస్తనని ముందుకు వచ్చి భూమి దానం చేయడం చాలా సంతోషమైన విషయమని, గతంలో కూడా గ్రామ అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన వారిని కూడా అభినందిస్తూ ఇంకా కూడా గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తోడ్పాటును అందించాలని కోరుకుంటూ ఈ సన్మానం చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, దేవాలయం చైర్మన్ కట్ట వెంకటయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి, నాంపల్లి రవీందర్, బండారి సతీష్,ఎండి అక్బర్,దొమ్మటి రాము, ముత్యాల కొమ్మలు , మహిళా నాయకురాలు తీగల సునీత,బీఆర్ఎస్ నాయకులు తీగల సమ్మయ్య, బైరి కుమారస్వామి, గుజ్జ రవీందర్ రెడ్డి,అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



## ఆహార నాణ్యతను ఉపాధ్యాయులు పరిశీలించాలి

## ఎంపీడీవో భాస్కర్

## మోడల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

గణపురం (రూరల్) నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: మోడల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని గణపురం ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో శనివారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను ఎంపీడీవో భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రభుత్వ పాఠశాలలో వసతిగృహాలపై ప్రత్యేక దృష్టి సారించారని అందులో భాగంగానే ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల ఉపాధ్యాయులు పరిశీలించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం అందుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్, పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతి ఉన్నారు.





## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స మరియు గాలి కుంటు వ్యాధుల నివారణ టీకాలు



నర్సింహులపేటనవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్. ఉచిత గర్భకోశ వ్యా ధుల చికిత్స మరియు గాలికుంటు వ్యాధుల టీకాలు. శనివారం మండలం లోని కొమ్ముల వంచ, గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరంనకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశు వైద్య శాలల్లో మరియు గోపాల మిత్రులు వద్ద సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉన్నదని ఈ యెక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజే యడం జరిగింది ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ సౌమ్య వి ఏ ఎస్, డాక్టర్ వినోద్ వి ఏ ఎస్ పెద్ద ముప్పారం శిబిరానికి వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 121 పశువులు రాగా 29 ఎద్దులకు, 49 దూడలకు నట్టల నివారణ మందులువేయడం జరిగిందని వారు అన్నారు. మరియు 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేయడం జరిగిందని అన్నారు. శిబిరంలో పాడి రైతులకు మినరల్ మిక్షర్, నట్టల మందు, క్యాల్సియం ఉచితంగా పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గోపాలమిత్ర సూపర్వైజర్ అనిల్, గోపాల మిత్రులు యాకుబ్ పాష, వెంకటయ్య,రాజు,గ్రామ పాడి రైతులు , తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని వారు అన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

## తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి



గణపురం, నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం భోజనం అందేలా చూడాలని తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో శనివారం మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం కస్తూర్బా గాంధీ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రతి నెల డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా రిజిస్టర్లను తనిఖీ చేశారు.



## శుభకార్య వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క

తాడ్వాయి నవంబర్ 23మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కొండపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సమ్మక్క సారలమ్మ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ అరెం లచ్చు పటేల్ గృహప్రవేశానికి కూతుళ్ల రీతిక పటేల్ లక్మ దిదిక పటేల్ కర్ణ వేదన శుభకార్యానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణభివృద్ధి ,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్,ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,కన్నాయిగూడెం మాజీ జెడ్పిటిసి గాంధీ , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్ , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి,యాదగిరి గుట్ట రెడ్డి సంఘం అధ్యక్షులు రాంరెడ్డి,వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, జిల్లా నాయకులు , మండల నాయకులు కల్తీ రమేష్,గంట సాయి రెడ్డి,దాసరి శివానంద్ , తదితరులు పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధుల శిబిరం



చిట్యాల నవంబరు 23, మేజర్ న్యూస్: మండలం లోని తిరుమలాపురంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహిం చారు. జిల్లా పశుసం వర్ధ శాఖ ఆధ్వర్యంలో శని వారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏడి డాక్టర్ వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడి వెంకన్న మాట్లాడుతూ పశువులు ఏదకు వచ్చినప్పుడు లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయిస్తే మేలు జాతి ఆడ దూడలు వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. శిబిరంలో 34 పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు అజయ్, మైథిలి, సూపర్ వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్ర లక్ష్మణ్, పశువైద్య సిబ్బంది సుజాత, కరుణాకర్, రైతులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



నర్సంపేట, నవంబర్ 23,సూర్య మేజర్ న్యూస్:వంట బిల్లులు మంజూరు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అన్ని ప్రాజెక్టుల లో ఆగస్టు వరకు బిల్లులు మంజూరు అయి నర్సంపేట ప్రాజెక్టులో మాత్రమే ఆగినట్లు వాటిని వెంటనే విడుదల చేయాలని అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి సంక్షేమ అధికారి కార్యాలయంలో ఈ ఓ రేవతి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిల్లులు మంజూరు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,స్వంతంగా ఖర్చు పెట్టాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.చాలిచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న అంగన్వాడీ లపై బిల్లులు భారం అధికమైందని,బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి బత్తినీ శిరీష,అధ్యక్షురాలు రమాదేవి,సుజాత, సచిదేవి పాల్గొన్నారు.

## ఇసుక కావలసినవారు

## వేలంపాటలో పాల్గొనగలరు

### తహసిల్దార్ నాగరాజు



నర్సింహుల పేటనవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్. ఇసుక కావలసినవారు వేలంపాటలు పాల్గొనగలరు తహసిల్దార్ నాగరాజు. మండలంలోని కౌసల్యదేవుపల్లి గ్రామంలో ఇసుక నిలువలు ఉన్నాయని నమ్మదగిన సమాచారం మేరకు ఈనెల 18 తారీఖున ఏడు డాక్టర్ల ఇసుకను సీజ్ చేయడం జరిగింది. ఇట్టి ఇసుకను ఈనెల 25 సోమవారం రోజున కౌసల్యదేవుపల్లి గ్రామంలో ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహిస్తామని తహసిల్దార్ తెలిపారు. మండలంలోని ఆసక్తిగల, ఇసుక అవసరమున్న ప్రతి ఒక్కరూ వేలం పాటలో పాల్గొన వచ్చునని తెలియజేశారు.

## నూతన ఉపాధ్యాయులకు ప్రాన్ నంబర్

## కేటాయించి సకాలంలో జీతాలు అందించాలి

### టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బాలస్టి రమేష్



గూడూరు నవంబర్ 23 మేజర్ న్యూస్( సూర్య ): డీఎస్సీ-2024 ద్వారా నియామకం కాబడిన నూతన ఉపాధ్యాయుల ప్రాన్ నెంబర్ కేటాయింపు ఆలస్యంపై తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ( టి పి టి ఎఫ్ ) జిల్లా అధ్యక్షులు బాలాస్టి రమేష్ గారు శనివారం రోజు సబ్ ట్రెజరీ ఆఫీసర్ గూడూరు ని కలిసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ డీఎస్సీ 2024 నూతన ఉపాధ్యాయుల నియామకం అక్టోబర్ 10న జరిగి రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు ప్రాన్ నంబర్ రాకపోవడం వల్ల ఉపాధ్యాయుల వేతనాల్లో జాప్యం జరుగుతుందని ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలతో ముడిపడి ఉన్న ప్రాన్ నంబర్ ను వెంటనే ఉపాధ్యాయులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు ఈక ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి గండి ఉదయ్ కిరణ్, ఊకె శ్రీనివాస్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులను

## ఆశీర్వదించిన మంత్రి సీతక్క

భూపాలపల్లి టౌన్ నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: ములుగు నియోజకవర్గంలోని రామ్ నాయక్ తండ కు చెందిన భూపాలపల్లి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పోరిక సమ్మయ్య కుమారుడు ప్రశాంత్, స్వాతి దంపతుల వివాహానికి మంత్రి సీతక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు మంత్రి వెంట చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి పిసిసి సభ్యులు మల్లాడి రామ్ రెడ్డి రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి

## అండగా నిలిచిన క్లాస్మేట్స్



గూడూరు నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య ): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1990-1991 పదవ తరగతి చదివిన బ్యాచ్ మేట్స్ తమతో విద్యనభ్యసించిన మిత్రుడు అలవాల రాంబాబు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా శనివారం రోజున 1990 - 1991 పదవ తరగతి బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు రాంబాబు కూతురు ఆగు కృపా పేరుపై 35000 ఫిక్స్ డిపాజిట్ చేయించి మిత్రులకు కుటుంబానికి అండగా నిలిచారు,ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గుగ్గిళ్ళ పేరయ్య, సయ్యద్ కరీం,మహమ్మద్ రహీం, మేడి ప్రవీణ్,శ్రీలత,ఆశ, సదానంద చారి, యాకన్న, బత్తుల వీరస్వామి, గుర్రం ప్రభాకర్ పాల్గొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



చిట్యాల, నవంబర్ 23 మేజర్ న్యూస్: మండలంలోని నైన్ పాక గ్రామ శివారులో అక్రమంగా తరలిపోతున్న మూడు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని నైన్ పాక గ్రామ శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా అనుమతి పత్రాలు లేకుండా వస్తుండగా అట్టి ట్రాక్టర్లను పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సైచెప్పారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రేగొండ మండలం దామరంచపల్లి గ్రామానికి చెందిన బండి కిరణ్, రాయపల్లి గ్రామానికి చెందిన నీటూరి లింగారావు, పట్టెం శంకర్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సమ్మిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, యాకయ్య, కానిస్టేబుల్స్ నవీన్, అస్లాం, నాగరాజు, సందీప్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలపై సమీక్ష

### అన్ని గ్రామాల్లో నర్సరీలు ఏర్పాటు చేయాలి

### ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి




ఆత్మకూర్ నవంబర్ 23,(సూర్య న్యూస్): మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రామపంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది సమీక్ష సమావేశంలో ఆత్మకూరు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఈజిఎస్ నర్సరీ ఏర్పాటు చేయాలని టార్గెట్లు పూర్తి చేయాలని నర్సరీలో బ్యాగ్ ఫీలింగ్ ఈనెలాఖరులో పూర్తి చేయాలని ఈనెల 26న ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు సర్వే డేటా స్టార్ట్ అయిందని ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం డాటా ఎంట్రీ పూర్తి చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో రాజిరెడ్డి ఈసీ రాము టి ఏ లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్ అసిస్టెంట్లు అందరు పాల్గొన్నారు.

## మోడీ పై విశ్వాసంతోనే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు

### హర్షం వ్యక్తం చేసి సంబరాలు జరుపుకున్న బిజెపి శ్రేణులు



వర్ధన్నపేట,23నవంబర్(మేజర్ న్యూస్ సూర్య); భారత ప్రధాని నరేంద్ర మోడీ పై విశ్వాసంతో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిందని బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాది తిరుపతి రెడ్డి తెలిపారు.శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో బిజెపి మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో మహారాష్ట్రలో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నావ్ బిజెపి శ్రేణులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రజలకు భారతీయ జనతా పార్టీపై,ప్రధాని నరేంద్ర మోడీపై గల విశ్వాసానికి,నమ్మకానికి చిహ్నమే ఈ విజయమని కొనియాడారు.దేశంలోని పెద్ద రాష్ట్రాలలో ఒకటైన మహారాష్ట్రలో విజయం సాధించడం వల్ల దేశవ్యాప్తంగా మోడీ చరిష్మా బలపడింది అనడానికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజ్ కుమార్,స్వచ్ఛభారత్ అభియాన్ జిల్లా కన్వీనర్ నాంపల్లి యాకయ్య,మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కర్క సోమిరెడ్డి,ఉపాధ్యక్షులు కన్నవేణి దుర్గయ్య,అడుప రాజు,యువ మోర్చా బాధ్యులు బాబు,దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో బంగారు పతకం సాధించిన గురుకుల విద్యార్థిని



రాయపర్తి, నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల కు చెందిన 8 వ తరగతి విద్యార్తిని ఎం. హరిప్రియ జాతీయ స్థాయిలో గోవా లో ఈనెల 7 నుండి 10వ తారీఖు లో నిర్వహించిన కరాటే పోటీలలో బంగారు పతకం, కాంస్య పతకం సాధించినదని శనివారం కళాశాల ప్రిన్సిపల్ సరిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని హరిప్రియ ను శనివారం పాఠశాల లోని ప్రిన్సిపల్ సరిత,ఉపాధ్యాయులతో కలసి శాలువాతో సత్కరించి,అభినందించారు. ఈ పథకాలతో పాఠశాలకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు ఈ సందర్భంగా హరిప్రియకు శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లీలా,పిడి కలమ్మ, ఉపాధ్యా యులు రమ్యసుధ,సృజన,కల్పన తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలి

**రైతు శ్రేయస్సే ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేయాలి**

**ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ ను ఆదర్శంగా తీసుకోవాలి**

**రైతుల మధ్య సహకార భావనను పెంచాలి**

**గ్రామీణ బ్యాంక్ ను సందర్శించిన ఎమ్మెల్యే,పాలక వర్గాల సభ్యులు-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

భీమదేవరపల్లి నవంబర్ 23 మేజర్ న్యూస్ : రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి సహకార సంఘాలు పనిచేయాలని,ప్రతీ రైతు కుటుంబం ఆనందంగా ఉండాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం సంగెం,ఊకల్, కాపుల కనపర్తి రైతు సహకార సంఘాల పాలక వర్గాల సభ్యులతో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భీందేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణబ్యాంక్ ను సందర్శించి పరిశీలించారు.అనంతరం ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ సమావేశం మందిరంలో ముల్కనూరు సొసైటీ ఛైర్మన్,మాజీ ఎమ్మెల్యే ఏ.ప్రవీణ్ రెడ్డి బ్యాంకు అభివృద్ధి చెందిన తీరును ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ప్రతీ రైతు



సహకార సంఘం పాలక మండలి సభ్యులు నిబద్ధతతో పని చేసి పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పని చేసి రైతుల సంక్షేమానికి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం రైతులు ఏర్పాటు చేసుకున్న వ్యవస్థే రైతు సహకార వ్యవస్థ అని రైతు శ్రే



యస్సు కోసం విశ్వనాథరెడ్డి ముల్కనూర్ సొసైటీ ఏర్పాటు చేశారని అన్నారు. ముల్కనూర్ సొసైటీ1956 లో 379 మంది సభ్యులతో ఏర్పడ్డ సొసైటీ ఈ రోజు 7641మంది సభ్యులు సుమారు 18కోట్ల మూలధనంతో అభివృద్ధి చెందినదని అన్నారు.వ్యవసాయం పట్ల నిబద్ధత, రైతుల అవసరాలకు అనుగుణంగా రుణాల మంజూరు,వ్యవసాయ పరికరాలు,విత్తనాలు, ఎరువుల సరఫరా చేయడం రైతుల పంటలను తగిన ధరలకు విక్రయించే అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు.రైతుల మధ్య సహకార భావనను పెంచడం,సమర్థవైన నిర్వహణ విధానాలు రైతుల జీవితాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడంపై దృష్టి.ముల్కనూర్ సొసైటీ విజయానికి కారణాలుగా కనిపిస్తున్నాయని అన్నారు సమిష్టిగా కష్టపడితే ఏదైనా సాధించవచ్చని చెప్పడానికి నిదర్శనం ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ అని వారి స్ఫూర్తితో ప్రతి రైతు సహకార సంఘం పనిచేసేలా ఆయా పాలకవర్గాలు కృషి చేయాలని అన్నారు.1956లో సహకార సంఘాలను నాటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.రైతులు పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలు కాకుండా రుణాలు అందించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే సహకార సంఘాల ముఖ్య ఉద్దేశమని వివరించారు.ముల్కనూరు సహకార సంఘం స్ఫూర్తి రైతు సహకార సంఘాల స్ఫూర్తి కొనసాగించాలని కోరారు.రాజకీయ ప్రక్రియకు దూరంగా, క్షేత్ర



స్థాయిలో అందరినీ కలుపుకుపోయి కొన్ని కార్యక్రమాలను అమలుచేయాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందని అన్నారు.రైతు సహకార సంఘాలు ఆలోచనా ధోరణిని, కార్యక్షేత్రాన్ని మరింత క్రియాశీలంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.గ్రామ స్థాయిలో సహకార సంఘాలను రాజకీయ పార్టీలకు అతీతంగా తమ సభ్యుల ప్రాథమిక హక్కులపై పని చేసే స్వభావాన్ని తప్పకుండా పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.సహకార సంఘాల సమష్టితత్వానికి, బలానికి ఉండే ప్రయోజనమేమిటి? రైతు సహకార సంఘాలు తమ సభ్యుల నిత్య జీవిత, వృత్తిపరమైన సమస్యలపై మాట్లాడనంత కాలం వారి సమస్యలు పరిష్కారం కావు.రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు ఈ సహకార సంఘాల స్ఫూర్తిని కాపాడడానికి విచక్షణను ప్రదర్శించాలని అన్నారు.సమిష్టిగా కష్టపడితే ఏదైనా సాధించవచ్చని చెప్పడానికి నిదర్శనం ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ అని వారి స్ఫూర్తితో ప్రతి రైతు సహకార సంఘం పనిచేయాలని సహకార సంఘాలు రైతు సంక్షేమానికి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, రైతుల కోసం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ సహకార సంఘాలు అని దురదృష్టవశాత్తు రైతుల రక్షణకు కృషి చేయాల్సిన రైతు సహకార సంఘాలు రైతు భక్షకులుగా మారాయని అన్నారు .సొసైటీ లు రాజకీయాలకు నిలయంగా మారి వాటిని నిర్వీర్యం చేస్తున్నారని రాబోయే రోజుల్లో రాజకీయాలకతీతంగా పాలక వర్గం ఏర్పాటు చేయాలనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆలోచనలో ఉందని అన్నారు.అనంతరం ముల్కనూరు సొసైటీ నిర్వహణలో ఉన్న కాటన్ గోదాం, జిన్నింగ్ మిల్, ముల్కనూర్ డైరీ నిర్వహణ తీరును పరిశీలించారు.కార్యక్రమంలో ఊకల్, సంగెం,కాపుల కనపర్తి సహకార సంఘం ఛైర్మన్ లు బొమ్మల రమేష్,వేల్పుల కుమార స్వామి,సంపత్,పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు బ్యాటరీ స్ప్రే పంపు సెట్లు పంపిణీ



**సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి: శాస్త్రవేత్త సతీష్**

వరంగల్ ప్రతినిధి నవంబర్23 మేజర్ న్యూస్(సూర్య): పివి నరసింహారావు పశువైద్య కళాశాల ఆధ్వర్యంలోని కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు మరియు ఐఐటి ఖరగ్పూర్ హైదరాబాద్ చాప్టర్ పరస్పర ఒప్పందంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త,ప్రెసిడెంట్ సతీష్ చేతుల మీదుగా రైతుల్లో లబ్ధిదారులకు బ్యాటరీ ఆపరేటర్ స్ప్రేయర్స్ పంపిణీ చేయడం జరిగింది.ఐఐటి ఖరగ్పూర్ హైదరాబాద్ చాప్టర్ ప్రెసిడెంట్ డా. వై వి సతీష్ మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే కె.వి.కె మామునూరు వారి సహకారంతో చేస్తున్న మొదటి కార్యక్రమం అని అలాగే చిన్న సన్నకారు రైతులకు అధిక దిగుబడులు సాధించేందుకు ఇతర కార్యక్రమాలు మున్ముందు చేస్తామని తెలిపారు.రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సన్నకారు రైతులకు అవసరమైన చిన్న చిన్న పరికరాలు సంస్థ తరపున పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న మాట్లాడుతూ రైతులకు కలుపు ప్రధాన సమస్యగా ఉందని అలాగే విత్తనాలు విత్తేటప్పుడు కూలీల ఖర్చు అధికంగా అవుతుందని దీనిని అధిక మించడానికి అధునాతన పరికరాలు రైతులకు అవసరం ఉందన్నారు.కావున వచ్చే కార్యక్రమంలో పరికరాలు రైతులకు ఇవ్వాలని కోరారు.రైతులకు మిరప పంటలలో నల్ల తామర నివారణ పై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐఐటి ఖరగ్పూర్ హైదరాబాద్ చాప్టర్ వైస్ ప్రెసిడెంట్ డా. నాగరాజు,ప్రధన కార్యదర్శి ఆర్ రమేష్,కె.వి.కె శాస్త్రవేత్తలు డాక్టర్లు అరుణ్ జ్యోతి,సౌమ్య,రాజు, శశాంక్,సాయికిరణ్,గణేష్ మరియు రైతులు పాల్గొన్నారు.



# బిజెపి విజయోత్సవ సంబరాలు

కాటారం, నవంబర్ 23, మేజర్ సూర్య న్యూస్: దేశంలో రెండు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించడం పట్ల శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. బాణసంచ కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన రెండు రాష్ట్రాల ఎన్నికల్లో మహారాష్ట్రలో బిజెపి ఘనవిజయం సాధించడం, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మన భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి, ఆత్మకూరి స్వామి యాదవ్, రంజిత్ కుమార్, శ్రీశైలం యాదవ్, గంట అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుడి కుటుంబానికిసమ్మి గౌడ్ పరామర్శ

### కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం

### కేజీకేఎస్ రాష్ట్ర సభ్యులు, మండల అధ్యక్షులు ఉప్పలయ్య

### మృతురాలి కుటుంబానికి 75 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత



కేసముద్రం,నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కందాల వెంకటయ్య భార్య ఉపేంద్ర ఇటీవల అనారో గ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున మృతురాలి కుటుంబానికి 75 కిలోల బియ్యం నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేసి సమ్మయ్య గౌడ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కేజీ కేఎస్ రాష్ట్ర సభ్యులు, కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పలయ్య మాట్లాడుతూ ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని,ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, మోడం రాజు,గంధసిరి బుచ్చి రాములు,మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, సారయ్య, వెంకటమల్లు, వెంకన్న,సాంబయ్య,శ్రీను, వెంకటాద్రి,యాదగిరి, వెంకన్న, ప్రభాకర్,సుధాకర్ విజేందర్,అశోక్,హరీష్, ఎస్కే జానీ,ఎస్ కే సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మూఢనమ్మకాలు విడనాడాలి

### ఎస్ ఐ మురళీధర్ రాజ్



కేసముద్రం,నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలు మూఢనమ్మకాలు విడనాడాలని కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి కేసముద్రం విలేజ్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో పోలీసుల కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ..బాల్య వివాహాలు ప్రోత్సహించ రాదని,సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, రోడ్ భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.గంజాయి, గుడుంబా అక్రమ రవాణ, విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మురళీధర్ రాజు తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి





### -అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్23,మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎఫ్ ఏక్యూ నామ్స్ అనుసరించి రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యచ్చర్ అదనపు కలెక్టర్ అన్నారు.శనివారం మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల ప్రకారం ఎఫ్ ఏక్యూ నామ్స్ అనుసరించి రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తె బాగుంటుందని, అందుకు మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కేంద్రం నుండి కొనుగుల్లు చేసిన ఆరు లారీల ధాన్యాన్ని తరలించడం జరిగిందని, రైతులు పూర్తిగా నిబంధనలు పాటిస్తు, అధికారులకు సహకరించి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు.ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని, రైతులకు కొనుగోలు కేంద్రాల వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఏపీఎం తదితరులు ఉన్నారు.

# 26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



కేసముద్రం,నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న దేశవ్యాప్త నిరసన ఆందోళనలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ధర్నాను జయప్రదం చేయాలని వామపక్ష రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ లోని రైతు విశ్రాంతి భవనంలో కార్మిక, రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఉరి తాళ్లు బిగించే విధంగా, రైతును తన భూమిలో తానే కూలిగా మారే విధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నల్ల చట్టాలను తయారు చేసిందని, ఈ చట్టాల వెంటనే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా రైతులు ఆందోళనలో నిర్వహించ డంతోపాటు, దేశ రాజధాని సరిహద్దుల్లో లక్షలాది మంది రైతులు వీరోచితంగా పోరాటం చేయడం జరిగిందని, ఆ సందర్భంగా అనేక కుట్ర కేసులు దాడులను బిజెపి ప్రభుత్వం చేయించిన కూడా అదరకుండా, బెదరకుండా రైతులు అక్కడే ఉండి సమరశీల ఉద్యమాలు నిర్వహించడం వలన కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో రద్దు చేస్తామని మాట ఇచ్చిందని కానీ నేటికీ రద్దు చేయకపోవడం దుర్మార్గమన్నారు. అనేక సంవత్సరాలు కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సంస్కరణల పేరుతో పెట్టుబడిదారులకు, బహుళ జాతి సంస్థలకు అనుకూలంగా ఉండే విధంగా కార్మిక చట్టాలను సవరిస్తుందని, 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడం వలన కార్మికులు శ్రమ దోపిడి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎనిమిది గంటల పని దినం నుంచి 12 గంటల పని దినంగా మార్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే నిరసన ధర్నాను జయప్రదం చేయుటకై అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు మేక వీరన్న, ఆవుల కట్టయ్య, రేషపల్లి నవీన్, చొప్పరి శేఖర్, కంచ వెంకన్న, శివారపు శ్రీధర్, కన్మంత రెడ్డి భాస్కర్ రెడ్డి, గోడిశాల వెంకన్న, నీరుటి జలంధర్, మంద భాస్కర్, జల్లె జయరాజ్, బట్టు నాగేశ్వరరావు, బొమ్మన బోయిన ఎల్లయ్య, వేల్పుల వెంకన్న, ఆంగోత్ మంగిలాల్, వడ్డబోయిన లక్ష్మీనరసయ్య, శ్రీను పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో అన్నదానం ఎంతో విశిష్టమైనది



### అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

### ఇమ్మడి రాంబాబు గీతారాణి ఆధ్వర్యం లో

తొర్రూర్ నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు పట్టణం లో మహబూబాబాద్ జిల్లా కేంద్రకు వెళ్లే మార్గం కే.విబినగర్లో గల హరిహరక్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాల యంలో ఆలయ నిర్వాహకులు దారం ప్రసాద్ ఆధ్వర్యంలో, ఈ నెల 15నుండి స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారం భం అయింది. శనివారం ఆల య ట్రస్ట్ సభ్యులు, వ్యాపార వేత్త, ఆంధ్రప్రభ రిపోర్టర్ ఇమ్మ డి రాంబాబు, గీతా రాణి దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించి అయ్యు ప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప మాలదరించడం జన్మజన్మల పుణ్యమని ఏకాగ్రత మానసిక ప్రశాంతత దైవచింతన పెంచుతుందని చెప్పారు. నిర్వాహకులు మాట్లాడుతూ దారం ప్రసాద్, బిజ్జాల వెంకటరమణ, వల్లపు మధు లు.మాట్లాడుతూ కార్తీక మాసంలో అన్నదానం ఎంతో విశిష్టమైనదని,కీ. శే ఇమ్మడి శ్రీనివాస్ జన్మదినం 24 న పురస్కరించుకొని,రాంబాబు దంపతులు శనివారం మాల ధరించిన సుమారు 600 మం ది అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ పంపిణీ చేయడం,సహకిరించినందుకు వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని స్వామి వారిని కోరు కుంటున్నామని చెప్పారు. భక్తులు ఎవరైనా అన్నదానం కార్యక్రమం కు సహకారం అందించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఆలయ తాంత్రి పూజారులు రంజిత్ పొట్టి నంబూద్రి,రేగురి శ్రీనివాస్, నిమ్మల శేఖర్, బట్టి కమల్, వీరన్న వేమిశెట్టి రాము నాల్లం శ్రీనివాస్ చింత రజిని, బిజ్జాల వాసు, బిజ్జాల సుధీర్, రాధిక లతో పాటు సీనియర్ స్వాములు, కన్ని గంట కత్తి గధ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు







మహబూబాబాద్ టౌన్,నవంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య):ప్రతి ఏటా డిసెంబర్ మూడో తారీఖున అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించే క్రమంలో శనివారం మహిళ,శిశు,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని ఎన్.టి.ఆర్. స్టేడియం నందు జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలను జిల్లా సంక్షేమ అధికారి శిరీష ప్రారంభించి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మనోధైర్యాన్ని మరియు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. దివ్యాంగుల తో క్యారమ్స్ ,చెస్ మరియు షార్ట్ పుట్ వేసి దివ్యాంగులను ప్రోత్సాహపరిచారు. అదేవిధంగా ఈ క్రీడల్లో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయిలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రీడల పోటీలో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.దివ్యాంగులను ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి ఏటా జిల్లా స్థాయిలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కేటగిరి వైజ్ సీనియర్స్, జూనియర్స్ విజేతలు ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఓ.జ్యోతి పి.ఈ.టి.లు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగుల అసోసియేషన్స్ సభ్యులు బోర్ల ఉపేందర్ గౌడ్,

అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఓ.జ్యోతి పి.ఈ.టి.లు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగుల అసోసియేషన్స్ సభ్యులు బోర్ల ఉపేందర్ గౌడ్, మలుసురు, సయ్యద్ ఖాజ, రషీదా, యాకూబ్ పాషా, వినోద్ రెడ్డి, కృష్ణయ్య, వి.సాగర్, సుదర్శన్, రమేష్ మరియు సిబ్బంది బి.రాజు, పి.వెంకన్న, బిక్షపతి, వర ప్రసాద్ పాల్గొన్నారు.

# ఘనంగా గజ్జే పూజ మహోత్సవం





### పల్లె సంస్కృతికి అద్దం పట్టే రీతిలో కోలాటం

డోర్నకల్ నవంబర్ 23: మేజర్ న్యూస్ (సూర్య)నల్లెల్ల గ్రామంలో సాంస్కృతిక శోభ సంతరించుకుంది పల్లె సంస్కృతికి అద్దం పట్టే రీతిలో గ్రామంలోని సుమారు 20మంది మహిళలు గత 40రోజులుగా కోలాటం నేర్చుకుని శు క్రవారం సాయంత్రం గజ్జే పూజ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ పల్లెలో అంతరించి పోతున్న ప్రతి ఒక్క కళని కాపాడుకోవడం కోసం తమ సాంస్కృతిక బృందం పునుకోని పల్లెల్లో పటణ వాతావరణం అంతరించి పోవాలని పాత పల్లె జ్ఞాపకాలు అందిరికీ అందించాలనే లక్ష్యంతో టివిలు,స్మార్ట్ ఫోన్లలో కాలం గడిపే రోజుల్లో కనీసం నెలకు ఒక్కసారైనా బిజీ లైఫ్ కు విశ్రాంతి ఇవ్వాలని సరికొత్త రీతిలో ఆలోచించి కోలాటం నేర్చుకోవడం జరిగిందని తమ గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమంలో తమ బృందం పాల్గొనేల అందరూ మాస్టర్ శ్రీకాంత్ సహకారం విజయవంతంగా నేర్చుకుని గ్రామంలోని దాతల సహకారంతో శుక్రవారం సాయంత్రం గజ్జే పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి సహకరించిన దాతలను కోలాట బృందం శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు గ్రామంలోని ప్రజలు, మహిళలు,యువత పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల.నవీన్ కుమార్ నేతృత్వంలో డయాబెటిక్ క్యాంప్




తొర్రూరు నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ రోడ్డు లో గల విశ్రాంతిభవనం దగ్గర లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో డయాబెటిక్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ డయాబెటిక్ వ్యాధి అనగా షుగర్ వ్యాధి అని, ఇది వంశపారంపర్యంగా నైనా, లేదా మన ఆహారపు అలవాట్లలో తేడా వలనైనా, మనిషి ఒత్తిడికి గురైనప్పుడు కూడా ఈ వ్యాధి సంభవించవచ్చునని, దీనిని నెగ్లెక్ట్ చేయకూడదని దీనికి గల నివారణ ఉపాయాలను వివరించారు. షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారిని ప్రత్యేక మైన వైద్యులను కలవాల్సిందిగా సూచించారు ఈ సామాజిక సేవ చేస్తున్నందుకు ప్రజలు లయన్స్ క్లబ్ తొర్రూర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ తమ్మి రమేష్, కోశాధికారి లయన్ బోనగిరి శంకర్ లయన్ రవీందర్ రెడ్డి లయన్ నగేష్ లయన్ రమేష్ కుమార్ లయన్ నరేష్ రెడ్డి జలీల్ మొదలగు వారు పాల్గొన్నారు

## ఓటర్ నమోదు స్పెషల్ క్యాంపు ను పరిశీలించిన ఆర్డిఓ నారాయణ



పరకాల రూరల్ నవంబర్ 23, మేజర్ న్యూస్: ఓటరు నమోదు స్పెషల్ క్యాంపు ప్రోగ్రామ్ లో భాగంగా శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని 40,43, 49 ,51 ,56,59,60వ పోలింగ్ బూతులను పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూతుల వద్ద ఉన్న బి ఎల్ ఓ లను ఓటరు నమోదుకు సంబంధించిన 6,7,8 వ ఫామ్ లు ఎన్ని వచ్చాయని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ స్పెషల్ క్యాంపులో 18 సంవత్సరాలు నిండి ఉన్న ప్రతి ఒక్కరు పోలింగ్ బూత్ ల వద్ద ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరకాల రెవిన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి బిఎల్ ఓలు తదితరులు పాల్గొన్నారు.

### అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం

### జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్య



మహబూబాబాద్ టౌన్,నవంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య). విద్యార్థి దశలో విప్లవ భావాలకు ఆకర్షితుడైన ఫైండ్ల యాకయ్య ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు పట్టణ కమిటీ సభ్యుడిగా పట్టణ అధ్యక్షుడిగా పట్టణ కార్యదర్శిగా డివిజన్ అధ్యక్షుడిగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కార్యదర్శిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా జిల్లా కార్యదర్శిగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శిగా పనిచేస్తున్న ఫైండ్ల యాకయ్యను అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యవర్గం సమావేశం మహుబాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు తెచుల రంగయ్య రాష్ట్ర సహకార్ దర్శి పాయం చిన్న చంద్రన్న ప్రకటించారు యాకయ్య మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపథం జిల్లా కమిటీ కి విప్లవ అభినందనలు తెలియజేశారు

## పశువైద్య చికిత్సా శిబిరం



డోర్నకల్ నవంబర్ 23: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలంలోని బూరుగుపాడు గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య చికిత్సా శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. డోర్నకల్ మండల పశువైద్యాధికారి డా.నాగేశ్వర రావు ఈ శిబిరంలో 38 దూడలకు నట్టల నివారణ మందు,5 పశువులకు కృత్రిమ గర్భధారణ,56 పశువులకు గర్భకోశం వ్యాధుల శికిత్సా , 10 అనారోగ్య పశువులకు చికిత్స చెయ్యడం జరిగింది. మొత్తం 117 పశువులకు వైద్యం అందించడం జరిగింది. కురవి పశు వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ కేవలం ఆడదూడలు పుట్టే వీర్యంను ఉపయోగించుకోవాలన్నారు. రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు పొందుటకు పశువైద్యశాలలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రఘువీర్,చంద్రయ్య, గోపాల మిత్రలు లింగయ్య, రవీందర్, హరికిషన్,రైతులు రామిరెడ్డి, శ్రీనివాస్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన యశస్విని రెడ్డి

### ప్రయాణికుల సౌకర్యం కోసం తొర్రూరు బస్టాండ్ అభివృద్ధి చేస్తాం



తొర్రూరు నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పాలకుర్తి నియోజక వర్గం లోని సమస్యల పై చర్చించి న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్వినిరెడ్డి .పాలకుర్తి నియోజకవర్గం లోని ప్రయాణికుల కు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యం గా తొర్రురు బస్టాండ్ అభివృద్ధికి నిధులు పాలకుర్తి మండలం లో కూడా నిధులు మంజూరు చెయ్యాలని కోరగా సానుకూలంగా స్పందించి అభి వృద్ధి కి కావలసిన నిధులు మంజూరు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామి ఇచ్చారని యశస్విని రెడ్డి అన్నారు.

## రాయపర్తి ప్రభుత్వ హైస్కూల్ లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు

### పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్



పరకాల రూరల్ నవంబర్ 23 మేజర్ న్యూస్: నడికుడ మండలం రాయపర్తి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ చదువుతూ పోరాడుతూ చదువుకో అనే నినాదంతోనిరంతరం విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ లో చేరండి అని ఈ దేశంలో ప్రజాతంత్ర విద్యార్థులను నిర్మిస్తున్న ఎస్ఎఫ్ఐ లో భాగస్వాము అవడం అంటే దేశ నిర్మాణంలో పాల్గొన్నట్లు అని అన్నారు. స్వతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం సాధనకై ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్. విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే చాంపియన్ షిప్‌లో రెండు వెండిపథకాలు సాదించిన సానియా



మహబూబాబాద్ టౌన్,నవంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య): ఈ నెల 7-11-2024 నుంచి 10-11-2024 వరకు గోవాలోని పెడెం స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జరిగిన 24వ ఎఫ్ఎస్కే కరాటే చాంపియన్షిప్లో స్థానిక మహర్షి విద్యాలయ లో మూడో తరగతి చదువుతున్న మహబూబాబాద్ మండలం ఈదుల పూసపల్లికి చెందిన మహమ్మద్ సానియా అండర్ 10 విభాగంలో రెండువెండి పథకాలు సాదించింది. ఈ పోటీల్లో 25 దేశాలు పాల్గొనగా సానియా తన ప్రతిభ కనబర్చి పథకాలు సాదించింది. ఈ సందర్భంగా మహర్షి విద్యాలయం యాజమాన్యం, అధ్యాపక బృందం సానియా ను అభినందించారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు షబ్బీర్-సుల్తానా మాట్లాడుతూ తమపాప కరాటే లో 5 సంవత్సరాల వయసునుంచి పాల్గొని ఇప్పటి వరకు 3 గోల్డ్ మెడల్స్,సిల్వర్ బ్రోన్జ్ తో పాటు మరెన్నో ప్రశంశ పత్రాలు సాధించిందని తెలిపారు. తమ పాప లోని ప్రతిభను గుర్తించి స్పార్క్ కరాటే అకాడమీ మాస్టర్ అమీర్ పాషా సర్ ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి పోటీలలో పాల్గొనటానికి స్వయంగా తీసుకు వెళ్తారని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే మునుముందు మరెన్నో పథకాలు సాధించి మానుకోట జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమిదిగా రివార్డ్స్ అందుకున్న జిల్లా పోలీస్ అధికారులు





### అత్యధిక కన్విక్షన్ రేట్ గా మహబూబాబాద్ జిల్లా

### గంజాయి కేసు లో11 కన్విక్షన్స్, 39 మందికి జైలు శిక్ష.

మహబూబాబాద్ టౌన్,నవంబర్ 23, మేజర్ న్యూస్(సూర్య): శనివారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన రివార్డ్ మేళా లొ రాష్ట్రావ్యాప్తంగా గంజాయి కేసులలో ఎక్కువ కన్విక్షన్స్ మహబూబాబాద్ జిల్లా కు వచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఐపీఎస్ చేతులమిదిగా రివార్డ్స్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మాట్లాడుతూ. మహబూబాబాద్ జిల్లా లొ గంజాయి కేసులకు సంబంధించి ఎక్కువ కన్విక్షన్స్ రావడం అభినందనీయం అని అన్నారు. ఒక కేసులో దొషికి శిక్ష పడాలి అంటే కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నుండి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశపెట్టడంలో,దర్యాప్తు చేయడంలో ఎంతో శ్రమపడాల్సి ఉంటుంది అన్నారు. గంజాయి కేసులలో కన్విక్షన్స్ రావడంలో ప్రతిభ కనపరిచిన సిబ్బంది అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అభినందనలు తెలిపారు.



ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, మరిపెడ ఎస్.ఐ సతీష్, బయ్యారం ఎస్.ఐ తిరుపతి తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతులమిదిగా రివార్డ్స్ అందుకున్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి




### సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

కురవి నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శనివారం కురవి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా మరియు కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కడియం సత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కుంట ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతుందని, జాతీయ సహజ వనరులను, సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పోరేట్లకు తెగ నమ్ముతుందని విమర్శించారు. అనేక త్యాగాలు, రక్తతర్పణంతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చి సమ్మె హక్కును కాలరాస్తూ, పన్నెండు గంటల పని విధానాన్ని అమలు చేస్తూ కార్మికులను బానిసలుగా మార్చుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి ఇచ్చిన హామీలను విస్మరించిందని, పంటలకు గిట్టుబాటు ధరలు అమలు చేయడం లేదని తెలిపారు. రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 25నమండల కేంద్రంలో, 26 జిల్లా కేంద్రంలో జరిగే నిరసనలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల జిల్లా, మండల నాయకులు మల్లెడి కోటయ్య, నల్లపు సుధాకర్, పోతుగంటి మల్లయ్య, సామ పాపయ్య, యస్ కే మల్సూర్, కట్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా కేంద్రంలో నిరసన



### వామపక్ష ఐక్య కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో

### ఈ నెల 26 న జయప్రదం చేయండి

తొర్రూరు నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జిల్లా కేంద్రాలలో జరుగు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం నిర్ణయించింది. నేడు తొర్రూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సమావేశమైన ఏఐటియుసి, సిఐటియు, టి యు సి ఐ వివిధ రైతు కార్మిక సంఘాలు ప్రతినిధులు హాజరై ప్రసంగించారు. మనకు మంచి రోజులు వచ్చాయని పేరుతో కార్పొరేట్ కంపెనీలకు లాభాలను పెంచుతూ కార్మిక శ్రమ శక్తిని,దేశ సంపదను అదానీ,అంబానీ లాంటి వారికి దోచిపెడుతున్నారని ఆరోపించారు. కార్మిక లేబర్ కోడ్లను తీసుకొచ్చి కోట్లాదిమంది కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చునున్నారని వారు విమర్శించారు. రైతు పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించి, ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని మోడీ ఇచ్చిన హామీ నీటి మీద రాతలా మారిందన్నారు. రైతాంగానికి పూర్తిగా పంట రుణాలను మాఫీ చేసి బడ్జెట్ కేటాయింపులు పెద్ద ఎత్తున పెంచాలని అన్నారు.పెరుగుతున్న అధిక ధరలను అరికడుతూ గ్రామీణ ఉపాధి కూలీలకు రోజుకు 600 చెల్లిస్తూ 200 రోజుల పనిని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం నవంబర్ 15 నుండి 25 వరకు విస్తృత ప్రచార కార్యక్రమ పిలుపులో భాగంగా రేపు తొర్రూరు మండలంలోని గ్రామాలలో రైతులను వ్యవసాయ కూలీలను కార్మికులను కలిసి మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరించనున్నామని వారు తీర్మానించారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు స్కూటర్స్ ర్యాలీని పెద్ద ఎత్తున చేపట్టనున్నామని సమావేశంలో తెలిపారు. 26న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు నిరసన ధర్నాకు పెద్ద ఎత్తున కదలాలని కార్మికులకు,రైతులకు కూలీలకు ఈ సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు హెూమ బిక్షపతి, కొత్తపల్లి రవి, ఎండీ యాకుబ్,ఆలకుంట్ల సాయిలు, గూడేల్లి ఎల్లయ్య ఎండి షరీఫ్ గణపురం. లక్ష్మణ్, జమ్ముల శ్రీను, కొత్త వెంకట్రెడ్డి, ధరావత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నవంబర్ 26న జిల్లా కేంద్రాల్లో నిరసనలు అనే కరపత్రాన్ని వారు విడుదల చేశారు.

# రవిని పరామర్శించిన విప్ రాంచందర్ నాయక్



కురవి నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య):బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్ తండ్రి ఈర్యానాయక్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ శనివారం వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్,ఆలయ కమిటీ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి,మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం,కాలం రవీందర్ రెడ్డి ,బాదావత్ రామునాయక్, శ్యామల శ్రీనివాస్ తదితరులున్నారు.

### గౌడ కార్తిక వనభోజన

### కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

### గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు

### వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,



హసన్పర్తి, నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య) ఖిల వరంగల్ చిల్డ్రన్ పార్క్ లో ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు జరుగుచున్న 22 వ గౌడ కార్తిక వనభోజన కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ సోదరులందరూ కుటుంబ సభ్యులతో హాజరుకావాలని గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , కొండ సురేఖ, దనుసరి సీతక్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం నందు కళాకారులచే సాంస్కృతి కార్యక్రమాలు, పిల్లలకు, పెద్దలకు వివిధ రకాల ఆటల పోటీలు ఉంటాయన్నారు. రాష్ట్రము లో ఎంతో పేరుగాంచిన వరంగల్ లో జరుగుతున్న ఈ గౌడ కార్తీక వనభోజన కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ సోదరులందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### జన సభ ను విజయవంతం చేయండి
### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ
### జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్



మొగుళ్లపల్లి నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య )మండలంలోని పర్లపల్లి గ్రామంలో వరంగల్ నగరంలో జన సభ విజయవంతం చేయాలని కరపత్రన్ని ఆవిష్కరించడం జరిగిందనీ మారపల్లి మల్లేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడవసారి అధికారంలోకి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం తన పాసిస్ట్ చర్యలను తీవ్రతం చేస్తా ఉంది ప్రజా తీర్పును గౌరవించకుండా రాజ్యాంగాన్ని అప హాస్య పాలు చేస్తుందన్నారు.ప్రజల హక్కులను ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు నిరాకరిస్తుంది ప్రజాస్వామ్య భావ ప్రకటన స్వేచ్ఛ పతన స్థాయిలో ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధంగా రాష్ట్ర హక్కులను కాలరాస్తున్నారన్నారు.ఒకే దేశం ఒక ఎన్నికంటూ జమిలి పేరుతో ప్రజలను దృష్టి మళ్లిస్తుంది హిందూ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నాలను మమ్మురం చేస్తా ఉంది హిందుత్వ ఏజెండాను అమలు చేస్తున్నారు పెరుగుతున్నధరలను నిరుద్యోగాన్ని ప్రజా సంక్షేమాన్ని విస్మరించారన్నారు.దేశ సంపదను ఆదాని అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అభివృద్ధి పేరుతో దోచిపెడతా ఉంది ఆదివాసీలు దళితులు మైనార్టీ ప్రజానీకంపై దాడులు పరంపర కొనసాగుతుంది అంతకులను విడుదల చేస్తూ సత్కారాలు సన్మానాలు చేస్తా ఉంది సంబరాలు చేస్తూ మరోవైపు హక్కుల కార్యకర్తలను ఉద్యమకారులను క్రూర చట్టాల కింద జైల్లో పెడుతున్నారు ఫాసిస్ట్ శక్తులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు జనసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పుల్యాల భగత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం



### ఫీజు రియంబర్స్ మెంట్ విడుదలపై ఎందుకు నిర్లక్ష్యం

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి

పరకాల రూరల్ నవంబర్ 23 మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్ లోఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ ,స్కాలర్షిప్ విడుదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజులు విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పరకాలలో జరిగిన డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు. గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న ఫీజులు విడుదల కాకపోవడంతో, విద్యార్థులు ఫీజులు కట్టలేక, చదువు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేసే ప్రభుత్వం విద్యార్థుల ఫీజులు విడుదల చేయడంలో మాత్రం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఫీజులు పెండింగ్లో ఉండడం వల్లే విద్యార్థులకు ఈ పరిస్థితి వచ్చిందని, ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన ప్రభుత్వం విద్యార్థులను మాత్రం మొండి చెయ్యి చూపింది. ఎన్నికల ముందు పెండింగ్లో ఉన్న ఫీజులు అన్ని విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం హామీని నెరవేర్చలేదని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని , కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంవత్సర కాలం అవుతున్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల మాత్రం మాట దాటవేస్తుందని, దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, పరీక్ష సమయంలో కాలేజీలు బంద్ కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ ,స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు జి.శివ శంకర వరప్రసాద్, ఎన్. విజేందర్ రెడ్డి, ఎస్ సాయి మనోజ్, ఓ.అంజి, డి.జాషువా, బి.భరత్, జి. సత్యశోదక్, వెంకటేష్, మహేష్ చంద్ర, నూరుద్దీన్ జాన్ పాల్గొన్నారు.

# ఉరి వేసుకునే వివాహిత మహిళా ఆత్మహత్య



పెద్ద వంగర నవంబర్ 23సూర్య మెజార్ న్యూస్పెద్ద వంగర మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన అనపురం స్రవంతి భర్త అన్నపురం అనిల్ వయసు సుమారు 26 ఈరోజు మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో బలవన్మారణానికి పాల్పడింది విషయం తెలిసిన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.విషయం తెలిసిన పెద్ద వంగర ఎస్సై క్రాంతి కిరణ్ ఆమె శవాన్ని పంచనామకు తరలించడం జరిగింది

# కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్తేజం నింపిన ప్రియాంకా గాంధీ గెలుపు

### నాలుగు లక్షలపై చిలుక రికార్డ్

### మెజారిటీ సాధించడం హర్షణీయం

### కాంగ్రెస్ వర్దన్నపేట పట్టణ

### అధ్యక్షులు మైస సురేష్ కుమార్

వర్దన్నపేట.నవంబర్23(మేజర్ న్యూస్ సూర్య):పోటీ చేసిన తొలి ఎన్నికలోనే ప్రియాంకా గాంధీ గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం మరింత రెట్టింపు అయిందని కాంగ్రెస్ పార్టీ వర్దన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ అన్నారు. శనివారం వర్దన్నపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాజీనామా తో కేరళ రాష్ట్రంలోని వాయనాడు పార్లమెంట్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రియాంకా గాంధీ బరిలో నిలిచి నేడు వెలువడిన ఫలితాల్లో రికార్డ్ మెజారిటీ సాధించడం హర్షణీయం అన్నారు. నాలుగు లక్షల పై చిలుకు మెజారిటీ ఇచ్చి గెలిపించి కేరళ రాష్ట్ర ప్రజలకు గాంధీ కుటుంబం పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు.

# మహారాష్ట్ర లో ఎన్డీయే అఖండ విజయం పై సంబరాలు



### లేగా రామ్ మోహన్ రెడ్డి ,పల్లె కుమార్ ఆధ్వర్యం లో

తొర్రూరు నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ, ఎన్డీయే అఖండ విజయం సాధించిన సందర్భంగా ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రజలు బీజేపీ, ఎన్డీయే కూటమి కి పెద్ద ఎత్తున మద్దతు పలికి మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు కు అవకాశం కల్పించి ఆశీర్వదించారని వారి నమ్మకాన్ని విశ్వాసాన్ని వమ్ము చేయకుండా మహాయుతి కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ, రాహుల్ ఉచిత హామీలను,దొంగ గ్యారెంటీ లను, కుట్రలను కుతంత్రాలను మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించి కర్రు కాల్చి వాత పెట్టారు అని తెలిపారు.రెండు రాష్ట్రాల్లో కలిపి కనీసం యాభై సీట్లు కూడా కాంగ్రెస్ పార్టీ గెలవలేదంటే కాంగ్రెస్ పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చు అని తెలిపారు.ఉప ఎన్నికల్లో కూడా బీజేపీ ఘన విజయం సాధించడం అభినందనీయం అని తెలిపారు.భారత దేశ ఆర్థిక రాజధానిగా ప్రఖ్యాతి గాంచిన ముంబై గడ్డ పై కాషాయ జెండా ఎగురవేయడం శుభపరిణామం అని, ప్రధాని నరేంద్ర మోడీ గారి సుపరిపాలన పట్ల ప్రజల్లో రోజురోజుకు విశ్వాసం పెరుగుతున్నదని తెలిపారు.రాబోయే రోజుల్లో తెలంగాణ లో కూడా కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులు సౌద రమేష్,రచ్చ కుమార్, ,గట్టు రాంబాబు,పైండ్ల రాజేష్,గడల శేఖర్, నవీన్ రెడ్డి,రాజ కుమార్,గట్ల భరత్,గుండా సురేష్,ఛలపతి రాజ్, జలగం రవి,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,కుమ్మరికుంట్ల శివ, రవితేజ, నిమ్మల సంపత్, నరసింహ చారి, తిరుపతి, కడెం యాకయ్య, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నిశిధర్ రెడ్డి



మొగుళ్లపల్లి నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)మొగుళ్లపల్లి మండలంలోని గణేష్ పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నాగాల గాని లచ్చమ్మ కుటుంబాన్ని జయశంకర్ భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి పరామర్శించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి,మండల అధ్యక్షులు చెవ్వ శేషగిరి,రేగొండ మండల అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, నాయకులు పెండ్యాల రాజు, శివకృష్ణ, రాకేష్ రెడ్డి,రాకేష్ తదితరులున్నారు.

### అయ్యప్ప పడిపూజ పోస్టర్ ఆవిష్కరణ

### పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ మహా పడిపూజ పత్రిక వరంగల్ పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరణ చేశారు. అయ్యప్ప దేవాలయంలో డిసెంబర్ 11వ తేదీ బుధవారం ఉదయం జరిగే మహాపడిపూజ కార్యక్రమానికి రావలసిందిగా తెలిపారు. ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప భక్త సేవాశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మ శ్రీ టీఆర్ బాలసుబ్రమణ్యశర్మ నిర్వాహకులు అర్చకులు గణపతి శర్మ అయ్యప్ప స్వామివారి శేషవస్త్ర ప్రసాదములు అందించారు. అనంతరం స్వామివారి మహా పడిపూజ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొని అయ్యప్ప స్వామివారి దర్శించు కోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

### గ్రూప్ 2 ఎగ్జామ్ పై అవేర్నెస్ ప్రోగ్రాం




మరిపెడ,నవంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో కెరీర్ గైడెన్స్ సెల్ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో గ్రూప్ -2 పోటీ పరీక్షపై శనివారం అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ టి.జవన్ కుమార్ అభ్యర్థులకు పలు సలహాలు సూచనలు చేశారు.పోటి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు,కళాశాలలో ఉన్న విద్యార్థులు గోల్ సెట్ చేసుకోవాలని,దానికోసం నిరంతరం కష్టపడాలని, టీచింగ్ సిబ్బంది ద్వారా గ్రూప్స్ ఎగ్జామ్స్ పై పట్టు సాధించాలన్నారు.కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ వెంకటరమణ,ఎన్ ఎస్ ఎస్ ఇన్ చార్జ్ డాక్టర్ జీ . వెంకయ్య,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం సుబ్రహ్మణ్యం,ఎకానమీపై డాక్టర్ షేట్ రామ్,జనరల్ ఆంగ్లంపై డా.వరలక్ష్మి, బయాలజీపై సురేందర్ రెడ్డి, లక్ష్మా ఆయా సబ్జెక్టుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.కే యాకూబ్,రమాదేవి, కొమరయ్య,ఉప్పలయ్య, గ్రూప్ 2 అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వాంకుడోత్ కొమ్మాలు ఆర్థిక సహాయంతో కోతుల బెడదకు నివారణ



గూడూరు నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మండల గ్రామపంచాయతీ పరిధిలో కోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు చిన్నపిల్లలు పెద్దలు కోతుల దాడిలో చాలామంది గాయపడుతుండగా వాటి భయంతో చిన్నపిల్లలని ఆడుకోవడానికి ఒంటరిగా పంపాలన్న భయంతో మండల గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలు వనికి పోతున్నారు కోతుల దాడిలో సుమారుగా 300 మంది పైగా చిన్న పిల్లలు పెద్దవాళ్లు తీవ్రంగా గాయపడ్డారు గృహనీలో వంట సామాన్లు నాశనం చేస్తుండడంతో పాటు రైతుల పంటలను ధ్వంసం చేస్తున్నాయి గూడూరు గ్రామపంచాయతీ ప్రజలు మహిళలు రైతులు పెద్దలు ఈ విషయమై మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ దృష్టికి తీసుకువెళ్లగా తన మనసు చలించిపోయి ఆ విషయమై గూడూరు గ్రామపంచాయతీ పెద్దలతో చర్చించి ఆ రాక్షసి కోతులను వెంటనే గూడూరు గ్రామపంచాయతీ నుంచి తరిమికొట్టాలని సంకల్పంతో కోతులను పట్టే వాళ్ళని పిలిపించి శనివారం రోజున తన సొంత ఖర్చు సుమారు 4 లక్షల రూపాయలతో కోతులను పట్టించడం జరుగుతుంది దీంతో గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు

ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామిలి గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. ప్రచార కమిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు. మండల యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్ మనోజ్ నీలం వినయ్ చప్పట్ల రాము షాజహాన్ కళ్యాణ్ దితరులు పాల్గొన్నారు.

## బాలయేసు అనుమతులు రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి







**విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బాలయేసు యజమాన్యం**

**విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం ఉధృతం చేస్తాం**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ**

దేవరుప్పుల నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య):నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న దేవరుప్పుల బాలయేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యజమాన్యంపై విద్యాశాఖ సంబందిత అధికారులు చర్యలు తీసుకుని పాఠశాల అనుమతులను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వంలో పాఠశాలను సందర్శించిన విద్యార్థి సంఘం నాయకులను అసభ్యకర పదజాలంతో దూషించిన కరస్పాండెంట్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ సంబంధిత అధికారులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా ప్రాగాణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దాసగాని సుమా మాట్లాడుతూ కనీస మౌళిక వసతులు లేని బాలయేసు పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. స్కూల్ బస్సులకు అటెండెంట్ లేకపోవడం వల్లనే ఓ చిన్నారి బలైపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులో అనుమతికి మించి విద్యార్థులు, సరైన శిక్షణ లేని డ్రైవర్లు, ఆ డ్రైవర్లకు రోజు వారి వేదనం చెల్లించి శ్రమ దోపిడీకి కారణమవుతున్న యజమాన్యం ఇన్ని జరుగుతున్న నిమ్మకు నీరెత్తన్నట్లుగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ సంబందిత అధికారులని మండిపడ్డారు. ఇరుకు గదులు, ప్లాస్టింగ్ చేయని గోడలు, శిథిలావస్థలో పాఠశాల భవనం, విద్యార్థులకు సరిపడా మూత్రశాలు, మరుగుదొడ్లు లేక ఇక్కట్లు ఇంకా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థుల యొక్క భవిష్యత్తు గురించి ఆలోచించే అవసరం ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు లేదా అని, కోట్లల్లో ఆదాయం ఉన్నా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని అధికారులకు తనిఖీలు చేసే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో తక్షణమే అధికారులు తనిఖీలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే బాలయేసు స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకునే వరకు మా ఉద్యమం ఆగదని హెచ్చరించారు. వెంటనే బాలయేసు యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసే వరకు విశ్రమించేది లేదని, లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన నిలబడి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని విద్యాశాఖ, సంబంధిత అధికారులను హెచ్చరించారు. అనంతరం నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్కూల్ బస్సులకు సంబంధించి ఆర్టీవో ను కలిసి వినతిపత్రం అందజేసి పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పొదల లవకుమార్ జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల రమేష్ యాకన్న రాథోడ్ జిల్లా నాయకులు కీర్తన ఆర్య శ్రీనాథ్ రాజేష్ తదితర విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సత్యసాయి 99వ జయంతోత్సవం





కురవి నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య):కురవిలోని ప్రశాంత నిలయంలో శ్రీ సత్యసాయిసేవాసమితి ఆద్వర్యంలో శ్రీసత్యసాయిబాబా వారి 99వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఉత్సవాలలో భాగంగా ప్రత్యేకపూజ కార్యక్రమాలను పురోహితులు బుక్క వీరన్న జరిపించారు.అనంతరం సేవా సమితి సభ్యులు పురోహితులు వీరన్న ను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో శ్రీసత్య సేవాసమితి కురవి కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్-రమాదేవి దంపతులు, శ్రీ సత్యసాయిసేవాసమితి నిర్వాహకులు గండెపల్లి తిరుమలరావు-లక్ష్మీ దంపతులు, సేవాసమితి బాధ్యులు యశ్వంత్ శర్మ, కర్నాటి మోహన్ రావు, వేమిశెట్టి సంతోష్, బత్తిని నర్సయ్య, శ్రీరాం ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యురాలుగా ప్రియాంక గాంధీ

## వయనాడ్ ప్రజల కు ధన్యవాదాలు

## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



తొర్రూరు నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)కేరళ రాష్ట్రం వయనాడ్ పార్లమెంట్ ఉపఎన్నికలో ఘనవిజయం సాధించిన ప్రియతమ నేత కాంగ్రెస్ పార్టీ ఆశా జ్యోతి ప్రియాంక గాంధీ పార్లమెంట్ సభ్యురాలుగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది నందుకు హృదయపూర్వక అభినందనలు. గతేడాది ఇదే రోజు నవంబర్ 23న పాలకుర్తి సభకు విచ్చేసి మీరు నాకు ఇచ్చిన ప్రోత్సాహానికి ఎల్లప్పుడు రుణపడి ఉంటాను. జీవితంలో మీరు మరిన్ని శిఖరాలను అధిరోహించాలని, ప్రజాసేవలో రాణించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

# క్రీడలు విద్యార్థుల ఎదుగుదలకు సోపానాలు








## ఎస్‌జీఎఫ్ఐ చైర్మన్, డీఈవో రవీందర్ రెడ్డి

కేసముద్రం,నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): క్రీడలు విద్యార్థుల ఎదుగుదలకు సోపానాలు అని ఎస్ జి ఎఫ్ ఐ చైర్మన్, మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 68వ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ అండర్ 17 బాల బాలికల పోటీల ప్రారంభ సమావేశం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాచకొండ ఏకాంబరం అధ్యక్షతన జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి హాజరు కాగా విశిష్ట అతిథులుగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా చైర్మన్,జిల్లా విద్యాధికారి ఏ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల నుంచి వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని విచ్చేసిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఆడాలన్నారు.జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని, క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు సోపానా లని, ఆరోగ్య వంతమైన శరీరంలోనే ఆరోగ్య వంతమైన మనసు ఉంటుందని, ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినిలు పాఠశాలలో క్రీడలలో పాల్గొనాలని తెలిపారు. ముఖ్యంగా బాలికలను క్రీడలలో పాల్గొనేలా చూడాలని ఫిజికల్ డైరెక్టర్లకు సూచించారు. క్రీడలకు సహకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి ని,ఆర్థిక దాతలైన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి ని, మాజీ విద్యా కమిటీ

చైర్మన్ లింగాల పిచ్చయ్య, పూర్వ విద్యార్థి భూక్య రామచంద్రనాయక్, పోడిటి దినేష్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చైర్మన్ రవీందర్ రెడ్డి అధికారికంగా క్రీడలు ప్రారంభమైనట్లు ప్రకటించగా మొదటగా నిజామాబాద్ వర్సెస్ వరంగల్ జట్లు ఆడాయి. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని జె. క్రాంతి, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్,అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ మందుల శ్రీరాములు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర పరిశీలకులు పివి రమణ,కృష్ణమూర్తి, రమేష్, ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జి సత్యనారాయణ,ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ గంట పుష్పలత, ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ మార్గం మౌనిక, వివో మాందాటి కళావతి,ఫిజికల్ డైరెక్టర్లు చెడుపల్లి ఐలయ్య,కొమ్ము రాజేందర్,శంకర్,విజయ్ చందర్, పాఠశాల ఉపాధ్యాయులు బి. సత్యనారాయణ,తండ సదానందం,వి.నాగేందర్, ఆర్.బిక్షపతి,ఎం ఏకాంబరం,వి.రాజేంద్ర చారి, బి.బాలసొరెడ్డి,కే. రాములు, కె. పార్వతి, ఎండి జుబేర్ అలీ, వి. రాము,జి.నాగరాజు, ఏ.లింగయ్య, సీఆర్పీ ఉదయ్,ఆఫీస్ సబార్డినేట్ యు.నవీన్, వివిధ జిల్లాల నుండి వచ్చిన కోచ్ కం మేనేజర్లు,అఫీషియల్స్, గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ ,అన్ మేన్ సమస్యలను పరిష్కరించాలని వినతి



మొగుళ్లపల్లి నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య ) తెలంగాణ విద్యుత్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా కార్యదర్శి మోత్కూరి కోటి జిల్లా ప్రెసిడెంట్ కోసరి భాస్కర్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి డివిజన్ ఇంజనీర్ పాపిరెడ్డి కి, సర్కిల్ సూపర్డెంట్ మల్హార్ నాయక్ లకు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ విషయం పై సూపర్డెంట్ ఇంజనీర్ మల్హార్ నాయక్ ఆర్టిజన్స్ కార్మికుల డ్యూటీల విషయం , పెయిడ్ హాలిడేస్ ఇంక్రిమెంట్, ప్రొబేషన్ కమీస్మెంట్ కంప్లీషన్ పై సమస్యలపై తొందర్లోనే క్లియర్ చేస్తానని మాట ఇవ్వడం జరిగింది ప్రత్యేకంగా ములుగు డివిజన్ పరిధిలో ఉన్నటువంటి సబ్ స్టేషన్లలో ఆర్టిజన్ కార్మికులచే 12 డ్యూటీల నుండి 15 రోజులు చేపిస్తున్నారని తెలిపారు.సూపర్డెంట్ ఇంజనీర్ త్వరలోనే ఈ ప్రాబ్లమ్స్ క్లియర్ చేసి పది డ్యూటీలు ఏపిచ్చే విధంగా కృషి చేస్తానని మాట ఇవ్వడం సంతోషకరమన్నారు.అన్ మ్యాన్ కార్మికులకు ప్రతినెల ఐదో తారీకు లోపు పెరిగిన వేతనం ప్రకారం పూర్తిస్థాయి జీతం ఇచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది డీఈ గారు కి మనం ఇచ్చినటువంటి మెమోరాండంలో నీ అంశాలు ప్రతి ఒక్కటి సమస్యలపై స్పందించి మీకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. భూపాల్ పల్లి సూపర్డెంట్ ఇంజనీర్ మల్హార్ నాయక్ ములుగు డివిజన్లో 10 రోజులు డ్యూటీలు చేపిచ్చే విధంగా మాట ఇవ్వడం జరిగిందన్నారు.లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యల్ల సురేందర్ రెడ్డి దాస్యపు స్వామి ,ట్రెజరర్ ఎండి అంకుశావళి, వైస్ ప్రెసిడెంట్ దొంగరి సదయ్య,సేగ వేణుగోపాల్, రామ్టెంకి సమ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ తులసగిరి సమ్మయ్య, సాంబశివరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల రాజేందర్, పడిదల రవీందర్ రావు, అన్ మ్యాన్ కార్మికులు నరేష్, జన్నె రవీందర్, హరిచందర్, సంపత్, యు సురేష్, సామర్ల పైడయ్య, సుమారు 20 మంది కార్మికులు పాల్గొన్నారు.

# డిఈఓ రవీందర్ రెడ్డిని సన్మానించిన ఎస్టియు నాయకులు

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి

## ఎస్టియు జిల్లా అధ్యక్షులు కొరివి సుధాకరాచారి



తొర్రూరు నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ఏ.రవీందర్ రెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్టియు జిల్లా అధ్యక్షుడు సుధాకరాచారి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఉన్న పాఠశాలలో నెలకొన్న విద్యారంగ సమస్యలన్నిటిని చర్చించామని తెలిపారు.సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని డీఈఓకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా విద్యా రంగంలో అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ యాకూబ్ రెడ్డి,కార్యదర్శి చంద్రమౌళి,జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతల, మండల ప్రధాన కార్యదర్శి జి.శ్రీను, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ శేఖర్ కుటుంబానికి అండగా ఉంటాం

## ఆపదలో ఉన్న జర్నలిస్ట్ లకు ఆసరా అవుతాం

## టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్



తొర్రూరు నవంబర్ 23 మేజర్ న్యూస్ ,(సూర్య)ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తొర్రూరు కు చెందిన జర్నలిస్ట్ శేఖర్ కుటుంబానికి టియుడబ్ల్యూజే(ఐజేయు) అండగా ఉంటుందని, జిల్లాలో ఏ.. జర్నలిస్ట్ కు అవసరం వచ్చినా, ఆపద వచ్చిన శక్తిమేరకు ఆసరా అవుతామని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు.తొర్రూరు కు చెందిన జర్నలిస్ట్ శేఖర్ కుటుంబానికి ప్రభుత్వపరంగా అందవలసిన సహాయం కోసం దరఖాస్తులను మహబూబాబాద్ డిపిఆర్వో రాజేంద్రప్రసాద్ కు అందజేసారు. డిపిఆర్వో పరిశీలన అనంతరం ఇచ్చిన నివేదికను తాము స్వయంగా హైదరాబాద్ వెళ్ళి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి అందజేస్తామని, శేఖర్ కుటుంబానికి అండగా నిలవాలని, అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చూడాలని కోరుతామని జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లాకోశాధికారి వెంకటరమణ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది



## జర్నలిస్ట్ సంక్షేమ పథకాలకు, అక్రిడేషన్ కార్డులకు లింకు పెట్టవద్దు

## ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలి

## తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి టీఎస్ జేయు ఆధ్వర్యంలో వినతి

మహబూబాబాద్,నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):-జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జె యు) ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి టీఎస్ జేయు ఆధ్వర్యంలో సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా)ఎన్ యు జె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపని నాగరాజు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ లు ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇల్లు ఇల్లా స్థలాల సమస్యలను సైతం పరిష్కరిస్తామని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు నేతలు మాట్లాడుతూ తెలంగాణలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యతని వారు అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు వంటి అనేక సమస్యలను నివారించాలని వారు కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు అక్రిడిటేషన్ లింకును తీసివేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్రిడిటేషన్ కార్డులు పొందని అనేక మంది జర్నలిస్టులు తమ వృత్తి సేవలను కొనసాగించడంలో తీవ్రమైన ఆర్థిక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం కమిటీలను నియమించాలని, బాధితులకు న్యాయం అందించడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల, స్థలాలు కేటాయించడంలో ప్రస్తుత యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే సంఘాలకు మాత్రమే కాకుండా ప్రభుత్వం స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు (వీరంతా జర్నలిస్టులే) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ చేయాలని వారు కోరారు. తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, చిన్న పత్రికలు, మీడియాకు ఆర్థిక సాయం అందించడానికి ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం రూపొందించాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్నది ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వార్తల సేకరణలో ప్రమాదకర పరిస్థితులు, ఆరోగ్య ప్రమాదాలు, వృత్తి సంబంధిత బెదిరింపులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కాపాడడానికి ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జర్నలిస్టుల ఆసుపత్రి చికిత్సలు, ప్రమాద బీమా, ఆరోగ్య సంబంధిత సహాయాలు పొంద గలగాలని, జర్నలిస్టుల సురక్షిత భవిష్యత్తు కోసం ఈ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# విద్యతోపాటు నైపుణ్యాలు ఎంతో అవసరం






మహబూబాబాద్,నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఎంప్లాయఏబిలిటీ స్కిల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు రిసోర్స్ పర్సన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ ఎం. రామకృషన్ వ్యవహరించడం జరిగింది. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులను టాస్క్ రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా కోరుచూ దాని వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన రామకృషన్ మాట్లాడుతూ కళాశాల విద్య అనంతరం మంచి ఉద్యోగం పొందాలంటే విద్యార్థులకు కళాశాల విద్యతోపాటు కొన్ని అదనపు నైపుణ్యాలు అవసరమని చెప్పి కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్ అండ్ రీజోనింగ్ స్కిల్స్ తదితర అంశాలపై టాస్క్ ద్వారా ఇచ్చే వివిధ శిక్షణా కార్యక్రమముల గురించి వివరించారు. ఈ కార్యక్రమమునకు టి.ఎస్.కె.సి. కోఆర్డినేటర్ డా. వి. సాంబశివరావు నిర్వహణకర్తగా వ్యవహరించగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్, టి.ఎస్.కె.సి. మెంటారు డి. ఎస్. రామన్న, అధ్యాపకులు బి శ్రీనివాస్, డాక్టర్ బి. యమ్.వినోద్ కుమార్, ఏ.అన్నపూర్ణ, డాక్టర్ బి. హాతిరామ్, యం.సుమన్, యం. వీరు, డాక్టర్ కే. సుమలత, డాక్టర్ ఎన్. ప్రభావతి దేవి, డాక్టర్ పి. ఉపేందర్, వి. నాగరాజు, ఓ. ఉదయ్ కుమార్,హావిద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి -- అలవాల వీరయ్య



మరిపెడ,నవంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):ఎన్నికల్లో ఇచ్చిన హామీను అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు.శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్న ఆరు గ్యారెంట్లు అమలు ఎందుకు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.హామీలను అమలు చేయని యెడల సిపిఎం పార్టీ ప్రక్షాళ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.అలాగే జనవరిలో జరగబోయే స్థానిక ఎన్నికలకు పార్టీ సభ్యులు సిద్ధమవ్వాలని గ్రామాలలో విస్తరించి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్,మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న,బోడపట్ల రాజశేఖర్, దొందు మమత,కందాల రమేష్,కొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

**- భోజన తయారీలో నాణ్యత పాటించాలి**

**- తొర్రుర్ ఆర్డీవో గణేష్**



మరిపెడ,నవంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వం సూచించిన విధంగా విద్యార్థులకు మెను ప్రకారం మధ్నాహ్న భోజనం పెట్టాలని,భోజన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తొర్రుర్ ఆర్డీవో గణేష్ అన్నారు.శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వంటశాలను పరిశీలించారు.వంటలను చూసి నిర్వాహకులతో మాట్లాడి మెను తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటుగా భోజన వసతి కూడా కల్పిస్తోందన్నారు.ఆయన వెంట మరిపెడ తహసీల్దార్ డి.సైదులు,ఆర్ఐ శరత్, అంగన్ వాడీ టీచర్ బాప్పంగు లక్ష్మి ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ భారత రాజకీయాలకు ప్రియాంక గాంధీ ఒక దిక్సూచి



**ప్రియాంక గాంధీ ఘన విజయాన్ని పురస్కరించుకొని**

**కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తల సంబరాలు**

మహబూబాబాద్,నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గుమ్మనూరు లో టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ప్రియాంక గాంధీ ఘన విజయాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తల సంబరాలు జరుపుకున్నారు. కేరళ రాష్ట్రంలోని వయనాడు పార్లమెంటరీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యంత మెజారిటీ నాలుగు లక్షల పైచిలుకు మెజారిటీతోహొగెలుపొంది భారత రాజకీయాలను తన వైపు తిప్పుకోవడంలో విజయం సాధించారు. ముఖ్యంగా వై నాడు పార్లమెంటు స్థానం గురించి గానీ ప్రియాంక గాంధీ గురించి చెప్పుకోవాలంటే తన సోదరుడు గత పార్లమెంటరీ ఎన్నికల్లో రెండు స్థానాల నుండి విజయం సాధించడంతో వైనాడు స్థానానికి రాజీనామా చేసి తన సోదరి అయిన ప్రియాంక గాంధీ ని బరిలో నిలిపారు. గాంధీ, నెహ్రూ కుటుంబానికిహొ చెందిన ఇందిరా గాంధీ మనమరాలైన ప్రియాంక గాంధీ ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొని మొట్టమొదటిసారిగా తాను పోటీ చేసిన వైనాడు పార్లమెంటరీ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఆనందించేదగ్గ విషయం . ప్రియాంక గాంధీ విజయం భారతదేశ రాజకీయాలను రాబోయే కాలంలో అత్యంత ప్రభావితం చేయగలరు, తన నానమ్మ ఇందిరా గాంధీ పట్టుదల, మొండితనం, ధైర్యం, రూపం, ప్రియాంక గాంధీలో కొట్టొచ్చినట్టు కనబడుతుంది, కాంగ్రెస్ పార్టీకి ప్రియాంక గాంధీ భవిష్యత్ భారత రాజకీయాలకు దిక్సూచిగా మారే అవకాశం ఉంది, ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సారథ్యంలో వచ్చే పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారం రావడం ఖాయం అని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు లింగాల వీరభద్రం గౌడ్ , హబూబాబాద్ పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు తేజావతి శంకరు నాయక్, మహబూబాబాద్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు చెన్న సీతారాములు, మైనారిటీ నాయకులు ఎస్కే గఫూర్ అలీ, మహబూబాబాద్ మండల ఎస్టీ సెల్ నాయకులు ధరావత్ నారాయణ, కొత్త యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి




**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జాటోత్ రాంచందర్ నాయక్**

కురవి నవంబరు 23 మేజర్ న్యూస్ (సూర్య): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచందర్ నాయక్ కోరారు. కురవి,సీరోల్ మండలాల్లోని నేరడ , కొత్తూరు (సి) గ్రామాల్లో కురవి సహకార సొసైటీ బ్యాంకు,ఐకెపి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దత్తు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని ఆయన సూచించారు. దళారులకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయ న తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బం దులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. రైతులకు గన్ని సంచుల కొ రత, ఇతరత్రా సమస్య లేకుండా చూడాలన్నారు.ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్,ఆలయ కమిటీ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి,మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం,కాలం రవీందర్ రెడ్డి,మలిశెట్టి వేణు,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్ని అనిల్,బాదావత్ రామునాయక్,శ్యామల శ్రీనివాస్,జెర్రిపోతుల మహేష్ గౌడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించింది

### -రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య



మహబూబాబాద్,నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):-భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్లో మహారాష్ట్రలో ఎన్డీఏ భారీ మెజార్టీతో గెలిచినందుకు స్వీట్లు పంచి బాంబులు పేల్చి విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్త జరిగిన ఉప ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ ఘనమైన విజయాన్ని సొంతం చేసుకుందని మహారాష్ట్రలో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించిందని తెలియజేశారు రానున్న రోజుల్లో జరగనున్నస్థానిక ఎన్నికల్లో కూడా బిజెపి గెలుస్తుంది అనడానికి ఇదే నిదర్శనమని తెలియజేశారు అలాగే మహారాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచంద్రరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రతిష్టమైందని మహారాష్ట్రలో సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందిస్తామని తెలియజేశారురానున్న రోజులలోతెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాధవ పెద్ది శశివర్ధన్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి చిట్టిమల్ల శ్రీను, సీనియర్ నాయకులు క్యాచువల్ శ్యామ్ సుందర్ శర్మ, కోమండ్ల రామారావు, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు సిరికొండ సంపత్, రూరల్ మండల అధ్యక్షుడు మారగాని రాజు గౌడ్, సయ్యద్ రేష్మ, ఓర్సు పద్మ, రత్నవత్ రమేష్ నాయక్, జెల్లి ప్రశాంత్, మల్లం యశ్వంత్, నెల్లుట్ల సతీష్, కందిపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భయాందోళనలో మున్సిపాలిటీ ప్రజలు

### - పిచ్చికుక్క దాడిలో ఐదుగురికి తీవ్ర గాయాలు

### - కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాలి

### - రోడ్డుపై నిలుచున్న వారిపై దాడి



మరిపెడ,నవంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో శనివారం పిచ్చికుక్క దాడిలో ఐదుగురు గాయపడ్డారు.మున్సిపల్ కేంద్రంలోని కార్గిల్ స్తూపం వద్ద వివిధ పనుల నిమిత్తం నిలిచి ఉన్న వ్యక్తులపై పిచ్చికుక్క ఒక్కసారిగా దాడి చేసింది.ఈ దాడిలో మరిపెడ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ మెరుగు సంజీవ,మాలోత్ అనిల్, ధారావత్ కొమురెల్లి,బానోత్ నాగులు,దుర్గాప్రసాద్, మరొకరు ఖమ్మం జిల్లాకు చెందిన బొబ్బ సంజీవరెడ్డి లకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి నాయక్ చికిత్స అందించారు.కుక్క కాటుకు సంబంధించి యాంటీ వ్యాక్సిన్ ను క్షతగాత్రులకు వేశారు.కాగా మున్సిపాలిటీలో కుక్కల బెడద కొంతకాలంగా ఎక్కువైంది.. వీధుల్లో గుంపులు గుంపులుగా కుక్కలు తిరుగుతూ ఒంటరిగా వెళ్లే పాదచారులపై దాడి చేస్తున్నాయి.ప్రతి ఏటా కుక్కల సంఖ్య గణనీయంగా పెరుగుతుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు చొరవ చూసుకొని వీధి కుక్కలను కట్టడి చేయాలని.. కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాలని పట్టణ వాసులు కోరుతున్నారు

# కృషి పట్టుదలతో చదివి వసతి గృహా విద్యార్థులు ముందంజలో ఉండాలి







### బీసీ బాలుర వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన తహసీల్దార్, ఎంపీడీవో

దేవరుప్పుల నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్, దేవరుప్పుల బీసీ బాలుర వసతి గృహాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేసిన తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ. ఈ సందర్భంగా వసతి గృహానికి సంబంధించిన పలు రికార్డులు, వంటగది, మరుగుదొడ్లను, పరిసర ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై వసతి గృహ సంక్షేమ అధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సంవత్సరం ప్రభుత్వ వసతి గృహాలలో మెరుగైన ఫలితాలు రావాలని అందుకు విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో చదివి జిల్లాలోనే వసతి గృహా విద్యార్థులు ముందంజలో ఉంచాలని అన్నారు. చదువులో వెనుకబడ్డ ప్రతి విద్యార్థిపై వసతి గృహ సంక్షేమ అధికారి తన సొంత బిడ్డల వల్లే భావించి ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులకు పెరిగిన డైట్ చార్జీల ప్రకారం రుచికరమైన నాణ్యమైన వేడి భోజనం అందించాలని వసతి గృహ ఆవరణ పరిసరాలు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వసతి గృహ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని అన్నారు. ఈ తనిఖీలో బీసీ బాలుర వసతి గృహం సంక్షేమ ఇంచార్జ్ అధికారి చింత యాకయ్య, ఆర్ఐ లు ఆంధ్రయ్య, రాజు వసతిగృహ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు




### తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన రైతుకూలీ సంఘాలు

### నాలుగు నల్ల చట్టాల కోడ్ ను రద్దు చేయాలి

### కార్మిక చట్టాల సవరణతో రైతులకు ఒరిగేది ఏమీ లేదు

### ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని అమలు చేయాలి

### రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ వర్తింప చేయాలి

### సీతారామ ప్రాజెక్టు నీళ్లను బయ్యారం చెరువుకి అనుసంధానం చెయ్యాలి

### 26 న దేశవ్యాప్తంగా జరిగే రైతాంగ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### మహబూబాబాద్ జిల్లా రైతు కూలి సంఘాల నాయకులు

బయ్యారం నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య):రైతు,కార్మిక హక్కులను హరించి వేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రైతు, కార్మిక నూతన చట్టాలను తీసుకొస్తూ కార్పొరేట్, పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా పనిచేస్తుందని, నల్ల చట్టాలు తీసుకురావడాన్ని నిరసిస్తూ ఈ రోజు మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో రైతు కూలి సంఘాల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ, తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు కూలీ సంఘాల నాయకులు గౌని ఐలయ్య, చిన్న చంద్రన్న, మండా రాజన్న, నందగిరి వెంకటేశ్వర్లు, సనప పుమ్మయ్య,సారిక శ్రీను, వల్లాల వెంకన్న, బిల్లకంటి సూర్యం, ఎస్కె మదార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు నల్ల చట్టాలను రద్దు చేస్తామని, పంటకు ఎంఎస్పి చట్టం చేస్తామని పార్లమెంటులో ప్రకటించి మూడు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ రద్దు చేయకుండా రైతులను మోసం చేసిందని వారు విమర్శించారు. సాక్షాత్తు పార్లమెంటులో రద్దు చేస్తామని ప్రకటించి రద్దు చేయకపోవడం రైతులను మోసం చేయడమేనని, 44 లేబర్ చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేసిందని, కార్మిక చట్టాల సవరణ పెట్టుబడిదారులకు, పరిశ్రమల యజమానులకు ఉపయోగపడేదే తప్ప కార్మికులకు ఒరిగేది ఏమీ లేదని విమర్శించారు. తక్షణమే నాలుగు కోడ్ లను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ కొందరికే చేసిందని,వెంటనే ప్రతి ఒక్క రైతుకు రుణ మాఫీ చేయాల్సిన డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లను రోళ్లపాడు చెరువు ద్వారా బయ్యారం చెరువుకి అనుసంధానం చెయ్యాలని, కనీసపు మద్దతు ధర చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రాలలో దేశవ్యాప్తంగా జరిగే కార్మిక, రైతాంగ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గన్న,రామగిరి బిక్షం,తుడుం వీరభద్రం, దొడ్డి తిరుమలేష్, రాసమల్ల ఉప్పలయ్య, నేతకాని రాకేష్,నంబూరి మధు,పూర్ణ, కళింగ రెడ్డి, దుర్గాప్రసాద్, మెరుగు మల్ల శంకర్,తోకల వెంకన్న యాకన్న, మురళి,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంతోషమే కాంగ్రెస్ లక్ష్యం

- గత పాలనకు భిన్నంగా పనిచేస్తున్నాం
- వారం రోజుల్లో సన్నాళ్లకు బోనస్
- అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి
- వెను వెంటనే కాంటాలు వేయాలి
- డిసెంబరు లోగా మిగిలిన వారికి రుణమాఫీ
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్



మరిపెడ,నవంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):రైతుల కళ్లల్లో సంతోషం,వారి జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ లక్ష్యమని,అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తోందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం ఆయన మరిపెడ మండలంలోని వీరారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎల్లంపేట గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి ధాన్యాన్ని నిల్వ ఉంచి రైతులను అరిగోస పెట్టిందని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ధాన్యాన్ని వెను వెంటనే కాంటాలు వేయటం జరుగుతుందన్నారు.అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్నాలకు బోనస్ కూడా వారం రోజుల్లోపే వేస్తున్నామన్నారు.రైతులు ప్రభుత్వం సూచించిన తేమ ఉండేలా,తాలు లేకుండా వడ్లు తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు వెను వెంటనే రైతుల వివరాలు ఆన్ లైన్ చేసి వారి ఖాతాల్లో నగదు త్వరగా పడేలా చూడాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వమనటానికి తమ పని తీరే నిదర్శనమన్నారు.

**త్వరలోనే పూర్తి స్థాయి రైతు రుణమాఫీ**

కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా ప్రకటించిన రైతు డిక్లరేషన్ లో భాగంగా రూ.31వేల కోట్ల రుణమాఫీలో ఇప్పటికే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశామని,డిసెంబరు లోగా మిగతా వారికి రుణ మాఫీ చేసి తీరతామన్నారు.ఈ లోగా టెక్నికల్ సమస్యలు ఉన్న రైతులు సమస్యలు సరి చేసుకోవాలని,ఆయా గ్రామాలు,మండలాల అధికారులను కలిసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. గత పాలకులు పదేళ్ల పాటు చేయని విధంగా రుణమాఫీ చేస్తూ దేశానికే ఆదర్శంగా కాంగ్రెస్ పాలన నిలుస్తుందన్నారు.అంతే కాకుండా రైతు భరోసా కూడా త్వరలోనే పట్టాలెక్కుతుందని,నిజమైన పేద రైతులకు ఆపన్న హస్తం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రైతుల బాగు కోసం అహర్నిషలు పాటు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపర్చాలని, కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు, మండల నాయకులు కొండం దశరథ,గండి వీరభద్రం,షేక్ అప్జల్,సయ్యద్ అప్సర్, యువ నాయకులు నవీన్, విజయ్,నిర్వాహకులు గండి రజిత శ్యామ్,బత్తెం సైదులు, గండి స్వరూప,బి. వెంకటమ్మ,జి.ధనమ్మ, కే.పద్మ,ఏ.అన్నపూర్ణ,ఈ. భాగ్యమ్మ,బి. స్వరూప,ఎం కవిత,జీ.మంజుల,జి.కవిత,డి.రచన,తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మనశ్శాంతి

## యాదాద్రీశుడిని దర్శించుకున్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు





దేవరుప్పుల నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య):యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారిని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి రమాదేవి - శ్రీకాంత్ గౌడ్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న బబ్బూరి దంపతులు యాదాద్రీశుడికి అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు వేదాశీర్వాదం అందించి అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. మానవుడి దైనందిన జీవితంలో అనేక ఒడి దుడుకులకు లోనవుతామని, దైవ చింతనతో కొంత మనశ్శాంతి కలుగుతుందని, ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు బబ్బూరి దంపతులు తెలిపారు.

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించిన భారతీయ జనతాపార్టీ



## కొత్తగూడ మండల కేంద్రంలో బిజెపి విజయోత్సవసంబరాలు

కొత్తగూడ నవంబర్ 23 ( మేజర్ న్యూస్(సూర్య ) మహారాష్ట్ర ఎన్నికల లెక్కింపు అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఎన్ డి ఏ కూటమి విజయ దుందిభి మోగించి 227 స్థానాల్లో చారిత్రాత్మక విజయం సాధించిన బిజేపి ఈ సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి మురళి మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నిక ఎక్కడైనా బిజేపి గెలుపే లక్ష్యంగా నరేంద్రమోడీ పరిపాలనను ఆకాంక్షిస్తూ విజయాలనుఅందిస్తున్నందున రాబోవు రోజుల్లో తెలంగాణలో కూడా బిజేపి అధికారం దిశగా ముందుకు పోతున్నందున రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కూడా గెలిపించాలని ప్రజలను కోరుచూ బిజేపి తెలంగాణలో అధికారం చేపడితే డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల అనేక ప్రజా సంక్షేమపథకాలుఅభివృద్ధి,విద్య,ఉపాధి మౌలిక సదుపాయాల కల్పన నేరుగా జరిగి తెలంగాణ అభివృద్ధి చెందుతుంది కావున ప్రధానమంత్రి నరేంద్రమోడీ వికసిత భారత్ లక్ష్యంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు పోతున్నందున మనం సైతం బిజేపికి మద్దతుగా నిలవాలని కోరుతూ సంబరాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పొడిశెట్టి రవీందర్, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శులు తోటకూరి మధు, బోనాల ప్రవీణ్ చారి, సీనియర్ నాయకులు గుగులోత్ స్వామి నాయక్, మండల ఉపాధ్యక్షులు చేవ్వ రాంచందర్, మండల ఉపాధ్యక్షులు వజ్జ రవి,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగాపురం బిక్షపతి,సీనియర్ నాయకులు కుండే శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిడి యాకయ్య,మెరుగు నాగరాజు,బూత్ అధ్యక్షులు కుమార్,నరేష్,బోడ సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాడే ఎద్దుకు కన్నీటి వీడుకోలు



ఇనుగుర్తి నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండల కేంద్రంలోని అనుగుల నరసయ్యకు చెందిన కాడే ఎద్దు శనివారం ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించింది.నరసయ్య తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు విత్తనాలు వేసి భోజన విరామంలో ఎద్దుకు మేత వేసి మళ్లీ విత్తనాలు వేయుటకు సిద్ధమయ్యే క్రమంలో ఎడ్లను వెళ్లి చూడగా అందులో ఒక ఎద్దు బావిలో పడి మృతి చెందడాన్ని చూసి నరసయ్య కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.ఒక గంట ముందు వరకు తమకు పనిచేసి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఎద్దును గొయ్యి తీసి దాహన సంస్కారాలు చేసి మానవత్వం చాటుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని అకారణంగా మరణించిన ఎద్దును చూసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ నాయకులు



దేవరుప్పుల నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని చౌడూరు గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కారుపోతుల నర్సయ్య గుండెపోటు మరణించగా బాధిత కుటుంబ సభ్యులను శనివారం రోజున పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి కారుపోతుల నర్సయ్య మరణం బీజేపీ పార్టీకి తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని శ్రద్ధాంజలి ఘటించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్ భాగాల నవీన్ రెడ్డి కారుపోతుల అశోక్ నరసింహాచారి తిరుపతి నాయక్ ఇనుముల యాకయ్య పన్నీరు రాజు ప్రశాంత్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ ను కలిసిన బల్దియా హన్మకొండ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు



### నూతనం గా ఎన్నికైన హన్మకొండ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం

వరంగల్ టౌన్, నవంబర్ 23, మేజర్ న్యూస్ సూర్య, ఇటీవల నూతనం గా ఎన్నికైన బల్దియా హన్మకొండ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శనివారం నగర మేయర్ గుండు సుధారాణి ని బల్దియా ప్రధాన కార్యాలయం లో మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించడం లో కృషి చేసిన మేయర్ కు ఈ సందర్భం గా కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్టర్లు మేయర్ కు విన్నవించారు. అనంతరం నూతనం గా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రు రమేష్ , ప్రధాన కార్యదర్శి గొలుసుల సంపత్ , ఉపాధ్యక్షులు గుగులోతు సంతోష్ నాయక్ , గండి కోట రాజు, సెక్రటరీ అప్పాల శ్రీనివాస్, ట్రెసరర్ పంచగిరి మాధవ శంకర్ ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పిడిఎఫ్ బియ్యం పట్టివేత





### పంజా విసిరిన టాస్క్ ఫోర్స్ మరియు పోలీస్ అధికారులు

### 96,200 రూ" విలువచేసే 37 క్వింటాళ్ల బియ్యం సీజ్

పరకాల రూరల్ నవంబర్ 23 మేజర్ న్యూస్: నడికుడ మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల గత కొద్ది రోజుల నుండి టాస్క్ ఫోర్స్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుచున్నది. దానిలో భాగంగా శనివారం మండలంలోని వరి కోల్. చర్లపల్లి గ్రామాలలోఅక్రమంగా పిడిఎఫ్ బియ్యం డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో కమలాపూర్, పరకాల పోలీసులతో కలిసి టాస్క్ ఫోర్స్ ఏ సి పి మధుసూదన్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ బృందం నడికూడ మండలంలో వరికోల్ శ్రీ రాజేశ్వర ఫౌల్ట్రీ ఫారం. యజమాని బొల్లం జనార్ధన్ రెడ్డి, చర్లపల్లి గ్రామానికి చెందిన బండి శంకర్ వద్ద 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ 65000/ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వరికోల్ గ్రామానికి చెందిన చరణ్ తేజ పౌల్ట్రీ ఫారమ్ యజమాని పిల్లల మర్రి రాజు వద్ద 12 క్వింటల బియ్యం 31,200 విలువ ఉంటుందని తెలిపారు. సదరు ఫారం యజమానులు కోళ్ల పెంపకం కొరకు నడికూడ మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి పీడీఎస్ రైస్ కొనుగోలు చేసినట్లు పోలీస్ విచారణలో తేలింది. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తదుపరి చర్యల నిమిత్తం పరకాల పోలీసులకు టాస్క్ ఫోర్స్ అధికారులు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పరకాల సిఐ క్రాంతి కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సిఐ ఎస్ రాజు, ఆర్ఎస్ఐ భాను ప్రకాష్, పరకాల ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లు కూల్చివేసి గ్రామానికి రానివ్వడం లేదని 50 మందిపై ఫిర్యాదు, కేసు నమోదు

**- దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ వెల్లడి**

దేవరుప్పుల నవంబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చింత అబ్బసాయిలు ఇల్లును అతని కులస్తులే కూల్చివేశారని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సృజన్ కుమార్ కథనం ప్రకారం.. గత సంవత్సరం కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చింత అబ్బసాయిలు అతని అల్లుడిని చంపిన కేసులో జైలు జీవితం అనుభవించి బెయిల్ పై బయటకు వచ్చి కరుణాపురం అనే గ్రామం వద్ద కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తుందనే సమాచారం తెలుసుకొని గ్రామంలోని అతని ఇంటికి చేరుకోగా ఇల్లు కూలిపోయి ఉందని, అతని కులస్తులే నువ్వు గ్రామానికి రాకూడదని అనగా అక్కడి నుండి వెళ్లిపోయి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి గ్రామానికి చెందిన మా కులస్తులే 50 మంది నా ఇంటిని కూల్చి వేశారని నన్ను గ్రామానికి రాకూడదని బెదిరిస్తున్నారని వారిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేటి సర్వే చింతలొద్ది లో



ధర్మసాగర్ నవంబర్ 23 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండలం దేవనూరు ముప్పారం గుట్టల్లో జాయింట్ సర్వే ద్వారా శనివారం చింతలొద్ది ప్రాంతంలో నిర్వహించారు. డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మోహన్, సర్వేయర్ సురేందర్, వేణు దశరథ్, ఆర్ ఐ అనిత లు ఈ సర్వేలో పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో గతంలో ఫారెస్ట్ అధికారులు కొట్టిన ట్రెన్చ్ లను పరిగణకు తీసుకుంటూ ప్రస్తుతం ఉన్న 842, 843,844,845,846,847,848 సర్వే నెంబర్లలో నేడు జాయింట్ సర్వే నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. సర్వే నంబర్ 847లో మాత్రమే వ్యవసాయ అనుకూల భూమి ఉందని మిగతాదంతా ఫారెస్ట్ భూమిగా ఉందని ఫారెస్ట్ అధికారులు అంటుండగా మాకు ఇచ్చిన ఆర్డర్ ప్రకారం మేము హద్దు నిర్ణయిస్తున్నామని మండల సర్వేయర్ వారు అనడం కోసం మెరుపు.